బాలల రక్షణ, భద్రతకు పటిష్టమైన చర్యలు : కలెక్టర్ హరిచందన దాసరి

హైదరాబాద్, జనవరి 7,ప్రభాతవార్త: బాలలరక్షణ, భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. బుధవారం బేగంపేటలోని టూరిజం హోటల్‌లో" బాలల హక్కుల సమస్యలు" పై జరిగిన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ బాలల రక్షణ, భద్రత అలాగే పరిరక్షణపై అనుబంధ శాఖలు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సైబర్ బెరింపులు, సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ మోసాల నుండి విముక్తి పొందేందుకు బాధ్యతాయుతమైన ప్రవర్తనపై విద్యార్థులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బెదిరింపులు, తోటివారి హింసను నిరోధించడం, పిల్లలలో సామర్థ్యాన్ని పెంపొందించడం విద్యాధికారులు ప్రాథమిక బాధ్యతగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.అలాగే నేటి ఆధునిక, సాంకేతి యుగంలో సోషల్ మీడియా పోస్టులు చేయడం ,ఫోక్సో చట్టం గురించి,సైబర్ క్రైమ్ లాంటిపై వ్యవస్థ పై పిల్లలు పాఠశాలల్లో ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నట్లు చెప్పారు.ఆన్‌లైన్ మోసాలకు పిల్లలు గురికావడం, డిజిటల్ దోపిడీ వంటి పెరుగుతున్న తరుణంలో అధికారులు, తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని అన్నారు. డిసిపి (ఉమెన్ సేఫ్టీ వింగ్) లావణ్య మాట్లాడుతూ పాఠశాలల్లో నివారణాత్మక పోలీసింగ్,బాలల భద్రతా చేపట్టిన చర్యలపై ఆమె వివరించారు. పిల్లల సామాజిక మాధ్యమాల వినియోగాన్ని పరిమితం చేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు,కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రోహిణి, జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్ రావు, డిప్యూటీ లేబర్ కమిషనర్ జాసన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ శైలజ, విద్య, పోలీస్, మహిళా,శిశు అభివృద్ధి శాఖ ల అధికారులు, జువెనైల్ జస్టిస్ బోర్డులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, తల్లి దండ్రు లు,పాఠశాల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, పౌరసంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన దాసరి, డిసిపి లావణ్య తదితరులు

హైదరాబాద్ వార్త

'కల్తీ' గాళ్లు!

-రెచ్చిపోతున్న లిక్కర్ మాఫియా..
-ఖరీదైన మద్యంలో నాసిరకం మిక్సింగ్
-శివారు ప్రాంతాలే అడ్డాలుగా సాగుతున్న దందా
-ఎక్సైజ్‌శాఖ దాడుల్లో వెలుగులోకి నిజాలు

హైదారబాద్, జనవరి 7,ప్రభాతవార్త: నగరంలోని కొన్ని మద్యం దుకాణాల్లో ఖరీదైన మద్యాన్ని దర్జాగా కల్తీచేస్తున్నారు.కంపెనీ, ఎక్సైజ్ శాఖ సీల్‌ను ఏ మాత్రం కదలించకుండా అందులోని మద్యాన్ని చాకచక్యంగా కొంత తీసి.. ఆభాగాన్ని ఛీప్‌లిక్కర్‌లతో నీళ్లను కలిపి విక్రయిస్తున్నారు. ఖరీదైన మద్యం తాగుతున్నామని ఫీలయ్యే వారు ఇలాంటి కల్తీ మద్యం బారిన పడి ఆరోగ్యాన్ని డబ్బును కోల్పోతున్నారు. ఇటీవల నగర శివారు ప్రాంతాల్లోనే ఇలాంటి కేసులు ఎక్కువగా వెలుగులోకి వస్తున్నాయి. వైన్‌షాపులు నిర్వహించే పరి మట్‌రూముల్లో , బార్లలో ఇలాంటివి ఎక్కువగా జరుగుతన్నాయి. తాజాగా ఖరీదైన మద్యం బాటిళ్లలో తక్కువ ధరలు కలిగిన మద్యాన్ని మిక్సింగ్ చేసి అధిక ధరలకు అమ్మకాలు జరిపే ముఠాను బుధవారం శంషాబాద్ డీటీఎఫ్ ఎక్సైజ్ సిబ్బంది దాడులు, తనిఖీలు నిర్వహించి పెద్ద మొత్తంలో మద్యంతో పాటు ఐదుగురు ముఠా సభ్యులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 139 ఖరీదైన మిక్సింగ్ మద్యం బాటిళ్లను, 136 ఖర్కిదైన మద్యం ఖాళీ సీసాలను, మూడు స్క్రూటీలను స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ ఏఈఎస్ శ్రీనివాసరెడ్డి, డీటీఎఫ్ సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి సిబ్బంది ప్రకృతి, మల్లేష్, నెహ్రూ,గణేష్, సాయిశంకర్, శేఖర్‌లు గచ్చిబౌళి ఫ్లైఓవర్, ఇందిరానగర్ రూట్‌వాచ్ నిర్వహించారు. ఇద్దరు వ్యక్తులు స్క్రూటిపై 15 బెన్‌విచ్ మద్యం బాటిళ్లను తీసువెలుతున్నారు. వాటిని పరీక్షించగా విలువైన మద్యం బాటిళ్లలో మిక్సింగ్ మద్యం ఉన్నట్ల గుర్తించి నిందితులను విచారించారు.తొలుతగా పట్టుబడిన దేశిని ప్రకాష్ గౌడ్, గద్వాల భరత్ అనే ఇద్దరిని అరెస్టు చేసి వారిని విచారించారు. ఈ మద్యం బాటిళ్లను ప్రకాష్ గౌడ్ తమ్ముడు అరవింద్ ఇంట్లోంచి తీసుక వస్తున్నామని తెలిపారు. నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు కూకట్‌పల్లి హౌజింగ్ బోర్డులో నివాసముంటున్న అరవింద్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అధిక ధరలు కలిగిన అరవింద్ ఇంట్లో 46 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసు కున్నారు. అరవింద్‌ను విచారించగా ఒరిస్సాకు చెందిన బుచ్చిదేవ్ మహంతి అనే వ్యక్తి వద్ద మిక్సింగ్ బాటిళ్లను తయారు చేస్తామని తెలిపారు. మహంతి ఇంటికి వెళ్లి తనిఖీలు నిర్వహించగా 54 మద్యం బాటిళ్లు లభించాయి. మహంతితోపాటు విక్రమ్ అనే వ్యక్తి సోదాలు నిర్వహించ గా 24 మద్యం బాటిళ్లు లభించాయి.

ఎక్సైజ్ అధికారులకు పట్టుబడ్డ కల్తీమద్యం, ముఠా సభ్యులు

బార్లు,ఫంక్షన్లకు సరఫరా..

ఔతీగలాగితే దొక్కంత కదిలి నట్లుగా ఖర్కిదైన మద్యం బాటిళ్లలో తక్కువ ధరలు కలిగిన రాయల్ స్టాగ్, ఇతర తక్కువధరలు కలిగిన మద్యాన్ని మిక్సింగ్ చేసి రూ. 20 వేల బాటిల్‌ను రూ. పదివేలకు, అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసు కుంటున్నట్లు విచారణలో వెల్లడయ్యింది .ఈ ముఠాలోని ఐదుగురు బార్లలోను, వివిధ పంక్షన్లలో మద్యం సరఫరా చేస్తారని ఎక్సైజ్ పోలీస్ విచారణలో వెల్లడయ్యింది. బార్లలోను, ఇతర ప్రాంతాల్లో ఖర్కిదైన మద్యం బాటిళ్లను, డబ్బాలను ఖరీద్ చేసి కొనుగోలు చేసి అందులో తక్కువ ధరల మద్యాన్ని నింపి అమ్మకాలు జరుపుతున్న ముఠాగా ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. మద్యం బాటిళ్ల, తయారు చేసే సామాగ్రి కలిపి రూ. 8 లక్షల మేరకు ఉంటుందని అంచనా వేశారు. కొందరు వ్యక్తులు తక్కువ ధరలకు ఎక్కువ ధరలు కలిగిన మద్యాన్ని ఇస్తామంటే నమ్మవద్దని, కొనుగోలు చేయవద్దని శంషాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ కృష్ణ ప్రియ అన్నారు. మద్యం వినియోగదారులు లెవ్వరు ఆరోగ్యానికి హానీ చేసే ఇలాంటి లిక్కర్‌ను కొనుగోలు చేయవద్దని కోరారు. ఈ ముఠా గుట్టును రట్టు చేసిన డీటీఎఫ్ టీమ్‌ను రంగారెడ్డి డిప్యూటి కమిషనర్ పి. దశరథ్ అభినందించారు. నిందితులను మద్యం బాటిళ్లను షేర్‌లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

మొదటిరౌండ్‌లో వర్జినల్ ...తర్వాత కల్తీ

శివార్లలోని చాలా బార్లలో కల్తీ చేసిన మద్యాన్ని చాలా చాకచక్యంగా మందుబాబులకు అంటగడుతున్నారు. మొదటిరౌండ్‌లో కోరుకున్న మద్యాన్ని సరఫరా చేస్తు.. రెండోరౌండ్ కోరితే ఒరిజినల్ లిక్కర్‌లో కొంత మొత్తాన్ని కల్తీచేస్తారు. మూడో రౌండ్‌కోరుకున్న వారికి దాదాపు కల్తీ మద్ యం లేదా వేరేబ్రాండ్‌లను సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తునా న్నాయి.అలాగే మరికొన్ని బార్లలో ఐబి,ఓసి పుల్‌బాటిళ్ల నుండి మద్యాన్ని తీసి ఖరీదైన బాటిళ్లలో కలుపుతూ కల్తీకి పాల్పడుతున్నారు. మరికొన్ని బార్లలో ఏకంగా బాటిళ్లలో వేరే కంపెనీకి చెందిన మద్యం కాకుండా మినరల్ వాటర్ కలుపుతూ యథేచ్ఛగా కల్తీకి పాల్పడుతూ మద్యం ప్రియులు జేబులకు చిల్లు పెడుతున్నారు. వైన్స్‌ల్లో మూతలు కొట్టే ఆనవాయితీ ఇటీవల కాలంలో బార్లకు ఎగబాకింది. అయితే నగర శివార్లలో ప్రత్యేకంగా సిబ్బందిని నియమించుకుంటున్నారు. రాత్రి సమయాల్లో ఇద్దరుచొప్పున మూతలు కొట్టేవిధుల్లో ఉంటున్నట్లు సమాచారం.

ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యమే కారణమా..!

కల్తీ మద్యం వ్యవహారాలను అరికట్టేందుకు తరుచుగా తనిఖీలు నిర్వహించాలి. వైన్‌షాపుల్లో మద్యం శాంపిళ్లు తీసి ల్యాబ్‌ల్లో పరీక్ష చేయించాలి. మరోవైపు నకిలీ మూతల తయారీదారులు, పంపిణీదారులపై కఠినచర్యలు తీసుకోవాలి. అక్రమాలకు పాల్పడే మద్యం వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.కానీ ఎక్సైజ్ శాఖలో ఈతరహా చర్యలు కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ నాయకుల అండదండలు,మూమూళ్ల వ్యవహారాలే ఈ నిర్లక్ష్యానికి కారణమేమోనన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రజారోగ్యంతో చెలగాటం వద్దు..

-ఆహార కల్తీపై కఠిన వైఖరి అవలంభిస్తాం
-పట్టుబడితే లైసెన్స్ రద్దు ..పిడియాక్ట్ కేసులు : సిపి సజ్జనార్ హెచ్చరిక

సమావేశంలో మాట్లాడుతున్న సిపి సజ్జనార్ తదితరులు

హైదరాబాద్, జనవరి 7,ప్రభాతవార్త: నగరంలో ఆహార కల్తీని ఇక ఎంతమాత్రం ఉపేక్షించేది లేదని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారిపై కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. కల్తీ రక్కసిని కూకటివేళ్లతో పెకిలించేందుకు పోలీసు, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలను రంగంలోకి దించుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఆహార కల్తీని నిరోధించడానికి తీసుకోవాల్సిన చర్యలపై బంజారాహిల్స్‌లోని టీజీఐసీసీసీలో బుధవారం ఆహార భద్రతా విభాగం ఉన్నతాధికారులతో సిపి అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీపీ మాట్లాడుతూ ఆహార కల్తీని తాము చిన్నపాటి నేరంగా చూడటం లేదని, ఇది ప్రజల ప్రాణాల మీదకు తెచ్చే "హత్యాయత్నం "గానే పరిగణిస్తామని తేల్చిచెప్పారు. కేవలం రోడ్డు పక్కన ఉండే చిరు వ్యాపారులనే కాకుండా, కల్తీకి మూలమైన తయారీ కేంద్రాలపై దాడులు చేస్తామని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను రూపొందించి.. అమలు చేస్తామని తెలిపారు. ఆహార కల్తీ నియంత్రణలో క్షేత్రస్థాయి సవాళ్లు, చేపట్టాల్సిన చర్యలపై సీపీ సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు పలు సూచనలు చేశారు. వాటిని పరిగణనలోకి తీసుకుని.. కల్తీ నివారణకు ఎస్‌వోపీ రూపొందించి, అమలు చేస్తామని సీపీ స్పష్టం చేశారు. తనిఖీలు, నమూనాల సేకరణ, సీజ్ చేయడం, అరెస్టుల ప్రక్రియలో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా పకడ్బందీగా వ్యవహరిస్తామన్నారు. వ్యాపారులు నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాల్సిందేనని సీపీ స్పష్టం చేశారు. కల్తీ కేసుల్లో పదే పదే పట్టుబడితే వారి వ్యాపార లైసెన్సులను శాశ్వతంగా రద్దు చేయిస్తామని వార్నింగ్ ఇచ్చారు. ప్రజారోగ్యానికి హాని తలపెట్టే కల్తీ మాఫియాపై పీడీ యాక్ట్ ప్రయోగించడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. కల్తీ జరుగుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే సమాచారం అందించేందుకు త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి ప్రత్యేక వాట్సాప్ లేదా టోల్‌ఫ్రీ నంబర్‌ను తీసుకువస్తున్నట్లు సీపీ తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో అదనపు సీపీ (క్రైమ్స్) శ్రీనివాసులు, జాయింట్ సీపీ (ట్రాఫిక్) జోయల్ డెవిస్, డీసీపీలు శ్వేత, అపూర్వ రావు, రూపేష్, గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తో పాటు ఐపీఎం డైరెక్టర్ డాక్టర్ శివలీల, డీఎఫ్‌సీ (రిటైర్డ్) విజయ్ కుమార్, ఏఎఫ్‌సీలు బాల్ రాజు, ఆనంద రావు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ జగ్గా రెడ్డి, అన్ని జోన్ల డీసీపీలు, అదనపు డీసీపీలు, తదితరులు పాల్గొన్నారు.

బస్సులో మహిళ హ్యాండ్ బ్యాగ్ నుండి 7 తులాల బంగారం చోరీ

హయత్ నగర్, జనవరి 7 ప్రభాతవార్త: బస్సులో ప్రయాణిస్తున్న మహిళా హ్యాండ్ బ్యాగులో నుండి 7 తులాల బంగారు ఆభరణాలు అపహరించుకు పోయిన సంఘ టన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... చౌటుప్పల్ విద్యానగర్ కాలనీకి చెందిన లెంకల అశోక్ రెడ్డి భార్య రమణమ్మ (53) ఈనెల 5న ఎల్బీనగర్ లో నివాసముండే తన కొడుకు కుమార్ వద్దకు వచ్చింది. ఈ నెల 6న సాయంత్రం 4.30 గంటలకు తిరిగి చౌటుప్పల్ వెళ్లేందుకు ఎల్ బీ నగర్ లో 555 నెంబరు బస్సు ఎక్కింది. బస్సు హయత్ నగర్ బస్టాండు దాటిన తరువాత హ్యాండ్ బ్యాగ్ జిప్ తెరిచి ఉండడాన్ని గమనించింది. పరిశీలించి చూడగా అందులో పెట్టన 4 తులాల బంగారు కంకణాలు, 2 తులాల బంగారు చైన్, రెండు బంగారు రింగులు (తులం) మరియు కొంత విడి బంగారం కన్పించలేదు. గుర్తు తెలియని దుండగులు బంగారం దొంగిలించినట్లు నిర్ధారించుకుని హ యత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు భద్రతా ప్రమాణాలను అందరూ పాటించాలి

-అదనపు సెషన్స్ జడ్జి ఆంజనేయులు

అత్తాపూర్ జనవరి7,ప్రభాతవార్త : విధిగా అందరూ రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించాలని రాజేంద్రనగర్ అదనపు సెషన్స్ జడ్జి ఆంజనేయులు తెలిపారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా బుధవారం రాజేంద్రనగర్ కోర్టు భవనముల సముదాయంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే అందరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించుకొని వెళ్లాలి, కార్లు నడిపే వారు మరియు అందులో ప్రయాణించే వారు సైతం తమతమ సీటు బెల్ట్ లను ధరించుకొనాలి, జీబ్రా క్రాసింగ్ ఉన్నచోట్ల తమ వాహనాలను నెమ్మదిగా నడిపించారు, మద్యము సేవించి వాహనాలను నడుపవద్దు, అంబులెన్స్ లకు తగిన దారిని ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు రాధిక, నిష్కపాత్రుడు, నరేష్, రత్నకుమారి న్యాయవాదులు తలారి శైలం, సుధాకర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ చారి, శ్రీనివాసులు, శ్రీధర్ రెడ్డి, షరత్ కుమార్, క్రిష్ణ, సుజాత పారా లీగల్ వాలంటీర్లు సంజీవ, బాల్ రెడ్డి కోర్టు సిబ్బంది వెంకట రంగారెడ్డి, నరేష్ గౌడ్ మరియు ఇతరులు పాల్గొన్నారు

ముషీరాబాద్ స్క్రాప్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం

-భయం గుప్పిట్లో భోలక్ పూర్, గుల్షన్ నగర్

చిక్కడపల్లి జనవరి 7 ప్రభాతవార్త : ముషీరాబాద్ నియోజకవర్గంలో భోలక్ పూర్, గుల్షన్ నగర్‌లో బుధవారం రాత్రి ఒక స్క్రాప్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. స్క్రాప్ గోదాంలో మొదలైన మంటలు వేగంగా పక్కనే ఉన్న ప్లాస్టిక్ , వైట్ల గోదాములకు విస్తరించ డంతో ప్రజలు, చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు ఒక్కరి భయభ్రాంతు లకు గురై పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్న వెంటనే ముషీ రాబాద్ ఫైర్ ఆఫీసర్ పి.దత్తు నేతృత్వంలో ఎగిసిపడుతున్న మంటల ను తీవ్రంగా కృషి చేసి అదుపులోకి తీసుకు వచ్చారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగ కుండా చర్యలు చేపట్టారు. సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షి స్తున్నారు. ఎగిసిపడు తున్న మంటల ఆర్పివేయ డానికి ప్రయ త్నాలు చేస్తున్నారు. ముషీరా బాద్ ఫైర్ స్టేషన్ సిబ్బంది హైడ్రా సిబ్బంది మూడు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. కాగా అగ్నిప్రమాదం వల్ల కలిగే నష్టం అంచ నా వేయాల్సి ఉంది. కాగా మంటలు భారీగా ఎగిసిపడు తుండటంతో ఆ ప్రాంతంలో దట్టమైన పొగ కమ్మేసింది. పూర్తి వివరా లు, నష్టప రిహారం అంచనా ఇంకా తెలియాల్సి ఉంది. ప్రజలు ఆ ప్రాంతానికి వెళ్లకుండా పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేస్తున్నారు. ప్రస్తుతం మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

పారిశుధ్య నిర్వాహణలో "జిహెచ్ఎంసి" అగ్రగామిగా నిలవాలి

- శానిటేషన్ అదనపు కమిషనర్ రఘుప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న ఎసి రఘుప్రసాద్, వివిధ జోన్ల కమిషనర్లు

హైదరాబాద్, జనవరి 7,ప్రభాతవార్త: అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి జీహెచ్ఎంసీని పారిశుద్ధ్య నిర్వహణలో అగ్రగామిగా నిలిపేలా కృషి చేయాలని శానిటేషన్ అదనపు కమిషనర్ రఘుప్రసాద్ అధికారులకు సూచించారు. ఈమేరకు బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నూతనంగా నియమితులైన జోనల్ కమిషనర్లు, అసిస్టెంట్ ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు ఆరోగ్యం, పారిశుధ్యంపై సమగ్ర ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా నగరంలోని ప్రజారోగ్యం, పారిశుద్ధ్య మౌలిక వసతులు, అమలులో ఉన్న కార్యక్రమాలపై విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారుల సందేహాలను రఘు ప్రసాద్ నివృత్తి చేశారు. ఈసందర్భంగా రఘుప్రసాద్ మాట్లాడుతూ 2,053 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో, 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులలో నివసిస్తున్న 1.34 కోట్ల జనాభాకు జీహెచ్ఎంసీ అందిస్తున్న పారిశుద్ధ్య సేవలపై వివరించారు. నగరంలో రోజుకు సగటున 9,100 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అవుతుండగా, వ్యక్తి ప్రాతిపదికన వ్యర్థాల ఉత్పత్తి 680.59 గ్రాములుగా ఉందని తెలియజేశారు. సానిటేషన్ వర్కర్లు, స్వీపింగ్ గ్రూప్స్, సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు, శాశ్వత పబ్లిక్ హెల్త్ సిబ్బంది, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు, సూపర్వైజర్లతో కూడిన బలమైన వ్యవస్థపై అవగాహన కల్పించారు. అలాగే పీపీపీ విధానంలో అమలవుతున్న సమగ్ర వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ, ప్రాథమిక, ద్వితీయ, తృతీయ సేకరణ విధానాలు, వాహనాల వినియోగం, అలాగే జవహర్‌నగర్ (48 మెగావాట్లు - అదనంగా 24 మెగావాట్లు ప్రగతిలో), దుండిగల్ (14.5 మెగావాట్లు) వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల వివరాలు తెలియజేశారు. నాలుగు కేంద్రాల్లో రోజుకు 2,000 మెట్రిక్ టన్నుల సామర్థం గల వ్యర్థాల ప్రాసెసింగ్ ప్లాంట్లపై కూడా వివరించారు.స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26కు సంబంధించి శుభ్రత, మూలంలోనే వ్యర్థాల వేర్పాటు, పారిశుద్ధ్య సదుపాయాలు, ప్రజా భాగస్వామ్యం వంటి అంశాలపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అలాగే వెక్టర్ బోర్న్ వ్యాధుల నియంత్రణ, వెటర్నరీ సేవలు, ఆహార భద్రత ప్రమాణాల చట్టం-2006 అమలుపై కూడా అధికారులు వివరించారు. ఈ ఓరియెంటేషన్‌లో అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్స్,వెటర్నరీ డైరెక్టర్లు, సీనియర్ ఎంటమాలజిస్టులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

రూ.50వేలు తీసుకుంటూ ఎసిబికి చిక్కిన దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్

హైదరాబాద్, జనవరి 7,ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని బాగ్ అంబర్‌పేట్‌లోని దేవాదాయ శాఖకు చెందిన భూమి సర్వే రిపోర్టు ఇచ్చేందుకు ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ అక్కవరపు కిరణ్ కుమార్ రూ. 1.50లక్షలు లంచం డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్లోని ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలో రూ.50వేలు లంచం తీసుకుంటుండగా కిరణ్ కుమార్ను ఏసీబీ అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు.

నకిలీ పట్టాలతో రూ.10.కోట్ల ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం

- కలెక్టర్ సంతకం పోర్జరీ చేసిన నలుగురిపై క్రిమినల్ కేసులు

నార్సింగి, జనవరి 7 ప్రభాతవార్త : నకిలీ పట్టాలు సృష్టించి ఏకంగా రూ.10.కోట్ల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు యత్నించిన నలుగురు వ్యక్తులపై నార్సింగి పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. గండిపేట తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలలోకి వెళితే... గండిపేట మండలం కోకాపేట్ గ్రామ సర్వే నెంబర్ 147.లో 2006లో అప్పటి ప్రభుత్వం నిరుపేదలకు 60,80.గజాల పట్టాలను ఇచ్చారు. ఈ పట్టాల పక్కనే వెయ్యి గజాల ఖాళీ స్థలం ఉంది. ఇటీవల కోకాపేట్‌లో భూముల ధరకు రెక్కలు రావడంతో గజం ధర ఏకంగా రూ. లక్ష వరకు పలుకుతుంది. దీంతో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రజా ప్రతినిదుల ముసుగులో ఉన్న కొందరు స్కెచ్ వేశారు. తమ బినామీల పేర్లపై 14.నకిలీ పట్టాలు సృష్టించారు. ఆ పట్టాలపై అప్పటి జిల్లా కలెక్టర్ హరీష్ కుమార్ సంతకంను పోర్జరీ చేశారు. 58.జీవోల కింద దరఖాస్తు చేసుకున్నామని, నిబంధనల మేరకే ప్రభుత్వం మాకు పట్టాలు ఇచ్చిందని దబాయిస్తూ, 4.పట్టాల పేరుతో ఏకంగా ఓ భారీ అపార్టుమెంట్‌ను నిర్మించేందుకు పూనుకున్నారు. ఈ నకిలీ పట్టాల విషయంను తెలుసుకున్న గండిపేట మండల తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి సదరు బినామాల వద్ద ఉన్న డాక్యుమెంట్లను పరిశీలించారు. దీంతో అసలు దొంగతనం వెలుగు చూసింది. పట్టాలపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగా లబ్దిదారుడి వివరాలు కాకుండా, ప్రైవేటు వెబ్‌సైట్ లు కనిపించాయి. అలాగే అప్పటి సీఎం కేసీఆర్ ఫోటో సైతం దూబ్లికేట్‌దే ఉంది. ఫ్రీఆఫ్‌కాస్ట్ అని ఉండాల్సిన చోట ట్రీ ఆఫ్ కాస్ట్ అని ఉంది. దీంతో ఈ పట్టాలను జిల్లా కలెక్టర్ కార్యాలయంకు పంపించి, అసలువా? నకిలీవా? అని విచారించగా ఇవి దొంగ పట్టాలని తేలింది. జిల్లా కల్టెర్ ఆదేశాల మేరకు 4.గురు వ్యక్తులపై క్రిమినల్ కేసులు పెట్టాలని 29.డిసెంబర్ 2025.న తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. 5.వ,తేదీన కేసులు నమోదు చేసినట్లు పోలీసులు రెవెన్యూ అధికారులకు తెలిపారు. ప్రస్తుతం నిందితులు నలుగురు పరారీలో ఉన్నారు. వీరి వెనుకాల ఉన్న సూత్రదారులు ఎవరన్నది కూడా విచారణలో తేలుస్తామని పోలీసులు పేర్కొంటున్నారు. కోకాపేట్‌లో వెలుగు చూసిన ఈ నకిలీ పట్టాల వ్యవహారంలో బినామీలు అమాయకులని, అసలు సూత్రదారులు తప్పించుకునేందుకు వీరిని వాడుకున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. బినామాల ద్వారానే అసలు సూత్రదారుల పేర్లు చెప్పించి, వారిని చట్ట పరిధిలో కఠినంగా శిక్షిస్తామని పోలీసులు తెలిపారు.

కోకాపేట్‌లోని ప్రభుత్వ భూమిలో కలెక్టర్ ఫోర్జరీ సంతకంతో నిర్మిస్తున్న అక్రమ కట్టడం ఇదే.

తహసీల్దార్ వివరణ

గండిపేట తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి

కోకాపేట్‌లోని సర్వే నెంబర్ 147.లో ఉన్న ప్రభుత్వ భూమిలో మొత్తం ఇళ్లపట్టాలు, ఇళ్లకు కేటాయించామని, వెయ్యి గజాల స్థలం ఖాళీగా ఉందని వివరించారు. ఇటీవల ఈ భూమిలో స్థానికులు కొందరు ఇళ్లు కడుతున్నట్లు తెలియడంతో మా సిబ్బంది వెళ్లి ఆ నిర్మాణాలను ఆపారని, నిర్మాణం దారుల వద్ద ఉన్న పట్టాలు తీసుకు వచ్చి విచారిస్తే అవి నకిలీవని మా విచారణలో తేలిందన్నారు. సదరు దుండగులు 58.జీవో కింద వచ్చిన పట్టాలంటూ ఏకంగా జిల్లా కలెక్టర్ సంతకంనే పోర్జరీ చేశారని తెలిపారు. నలుగురు దుండగులపై క్రిమినల్ కేసులు పెట్టాలని నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఇప్పుడు కేవలం 80.గజాల చొప్పున 4.పట్టాలే లభించాయని, స్థానికంగా మరో 10.ఇలాంటి దొంగ పట్టాలు ఉన్నట్లు చర్చ జరుగుతుందని, మా దృష్టికి వచ్చిందని, వారు నిర్మాణాలు ప్రారంభిస్తే ఉక్కుపాదం మోపుతామని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, ప్రభుత్వ భూములు ప్రజలందర

స్ట్రీట్ వెండర్‌లను వేధించవద్దు : సిఐటియూ

జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న వ్యాపారులు, సీఐటీయూ నేతలు

సికింద్రాబాద్, జనవరి 7 ప్రభాతవార్తః
మెట్టుగూడ మెట్రో రైల్వే స్టేషన్ నుండి తార్నాక చౌరస్తా వరకు ఉన్న స్ట్రీట్ వెండర్లను ట్రాఫిక్ పోలీసులు వేధించొద్దని కోరుతూ జీహెచ్ఎంసీ మెట్టుగూడ సర్కిల్ ఆఫీస్ ముందు సీఐటీయూ, స్ట్రీట్ వెండర్‌లు ఆందోళన కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న సీఐ 2 నగర అధ్యక్షుడు దశరథ్, వ్యాపార సంఘం నాయకుడు రమేష్‌లు మాట్లాడుతూ మెట్టుగూడ మెట్రో స్టేషన్ నుండి తార్నాక చౌరస్తా వరకు ఉన్న స్ట్రీట్ వెండర్లను, స్థానిక ట్రాఫిక్ సిఐ అన్ని పర్మిషన్‌లు ఉన్నప్పటికి ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఫుట్‌పాత్‌పై మధ్యాహ్న భోజనం, కూరగాయలు ఇతర వస్తువులు అనుకుంటున్న 45 నుంచి 50 కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. వాటి ద్వారానే కుటుంబాలను పోషించుకుంటున్నట్లు తెలిపారు. జోనల్ కమిషనర్ రవికిరణ్, డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులును కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు.కార్యాక్రమంలోనాయకులు కొండయ్య, కరుణాకర్, సందీప్, లక్ష్మీ, సరస్వతి, సరిత, సునీత, ఆశ. మల్లేష్, సీఐటీయూ సికింద్రాబాద్ జోన్ కన్వీనర్ ఎం అజయ్ బాబు పాల్గొన్నారు.

ఆరోగ్యమే సర్వసంపద : డా. సముద్రాల వేణుగోపాలాచారి

నూతన ప్రొడక్ట్‌ను విడుదల చేస్తున్న వేణుగోపాలాచారి, సుదర్శన్‌రెడ్డి, వెంకట్‌చౌదరి తదితర అతిథులు

రవీంద్రభారతి, జనవరి 7 ప్రభాతవార్త : మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అన్నివేళలా ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆరోగ్య సర్వసంపద-మహాభాగ్యమని కేంద్ర మాజీమంత్రి డా. సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. ఈమేరకు ఆర్.ఎం.పి డాక్టర్ల ఆత్మీయ సమ్మేళనంలో డిఆర్ఎస్ లైఫ్‌సైన్సెస్ న్యాచురల్ ప్రొడక్ట్స్‌ను వేణుగోపాలచారి చేతులమీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ సుదర్శన్‌రెడ్డి గత 20 సంవత్సరాలుగా మెడికల్ ఫీల్డులో ఎన్నోరకాల వస్తువులను తమ సంస్థ తయారుచేసి ప్రశంసలందుకుందని, నూతనంగా ప్రారంభించిన ఈ ప్రొడక్ట్ ఎలాంటి కెమికల్స్ లేకుండా సహజసిద్ధంగా తయారు చేయబడ్డాయని తెలిపారు. దీనివల్ల ఏవిధంగా దుష్ప్రభావాలు ఉండవని భరోసానిచ్చారు. ఎముకల బలానికి, రోగనిరోధక శక్తి, శక్తినిచ్చే శిలాజిత్ సంపూర్ణ ఆరోగ్యాన్నిచ్చే అశ్వగంధ అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎండబ్ల్యూ అధ్యక్షుడు డా. హుస్సేన్ డిఆర్ఎస్ లైఫ్‌సైన్సెస్ అధినేత వై.వెంకట్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

కథా, నవలా రచయిత్రిగా సుప్రసిద్ధులు జయశ్యామల

-తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎన్.గోపి

తురగా జయశ్యామలను సత్కరిస్తున్న తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎన్.గోపి

చిక్కడపల్లి జనవరి 7 ప్రభాతవార్త : కథా, నవలా రచయిత్రిగా సుప్రసిద్ధులు తురగా (మోచర్ల) జయశ్యామల అని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎన్.గోపి అన్నారు. బుధవారం వంశీసుధా రామరాజు విజ్ఞాన పీఠం ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత్రి తురగా (మోచర్ల) జయ శ్యామల రచన వంశీ స్వర్ణోత్సవ 28వ ప్రచురణ పూర్ణిమ నవలపై సమీక్ష చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో వంశీ సంస్థల వ్యవస్థాపకులు, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు నిర్వహణలో జరిగింది. కృష్ణా జిల్లా కోరుకొల్లు గ్రామానికి చెందిన జయశ్యామల ప్రస్తుతం ముంబైలో ఉంటూ రచనలు చేయడం విశేషమన్నారు. ఆమె రచించిన పూర్ణిమ నవలలో పల్లెసీమకు పరిమళాలలుగా, పల్లె వాతావరణాన్ని కళ్ళకు కట్టినట్లుగా ఈ పుస్తకం రూపొందించడం సంతోషంగా ఉందన్నారు .యాత్ర చరిత్రలు రాసారని, ఉద్వేగం , కుతూహలం తో రచనలు చేశారన్నారు. ఆసాంతం చేధించే నవల అని అన్నారు. ప్రముఖ పాత్రికేయులు జి.వల్లీశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య ఎన్.గోపి హాజరై ప్రసంగించారు. ప్రధాన వక్తలుగా సాహితి సామ్రాజ్ఞి అత్తలూరి విజయలక్ష్మి, జెవి. పబ్లికేషన్స్ అధినేత్రి జ్యోతి వలబోజు మాట్లాడారు. వంశీ మేనేజింగ్ ట్రస్టీ శైలజ సుంకరపల్లి తదితరులు పాల్గొన్నారు.

రూ.10 లక్షల వ్యయంతో ప్రభుత్వ పాఠశాలలకు విద్యా వెలుగు

కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ శతాబ్ది కార్యదర్శి పేరి నాగేశ్వరరావు , ప్రోగ్రాం చైర్‌పర్సన్ పేరి విజయలక్ష్మి

చిక్కడపల్లి జనవరి 7 ప్రభాతవార్త : హైదరాబాద్ శతాబ్ది లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కండ్లపల్లి, మీర్జాపూర్ ప్రభుత్వ ప్రాథమిక, హై స్కూళ్లలో చేపట్టిన సేవా కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు నూతన దిశానిర్దేశం చేస్తున్నాయి. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ శతాబ్ది కార్యదర్శి పేరి నాగేశ్వరరావు , ప్రోగ్రాం చైర్‌పర్సన్ పేరి విజయలక్ష్మి అన్నారు. బుధవారం విద్య, మౌలిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానం కల్పన లక్ష్యంగా లయన్స్ క్లబ్ చేపట్టిన ఈ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.కండ్లపల్లి, మీర్జాపూర్ ప్రాథమిక పాఠశాలల్లో సుమారు రెండు స్కూళ్లకు కలిపి రూ.10 లక్షల వ్యయంతో అత్యాధునిక ఎలక్ట్రానిక్ బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు, 40 బెంచీలను మోనిటరీ సపోర్ట్‌తో అందించడం జరిగింది. ఇప్పటివరకు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ శతాబ్ది తొమ్మిది ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని, ఆ స్కూళ్లకు అవసరమైన అన్ని రకాల వనరులు, మౌలిక సదుపాయాలను సమకూర్చడం విశేషం.ఎన్‌సిసిఎల్, ఎన్‌సిసిఎల్ అర్బన్ వారి సహకారంతో విద్యార్థులకు షూలు, బెల్టులు, బ్యాడ్జీలు పంపిణీ చేయడంతో పాటు రోబోటిక్స్‌లో శిక్షణ, సైన్స్ ల్యాబ్‌ల ఏర్పాటు, లైబ్రరీల అభివృద్ధి, వాష్‌రూమ్స్ నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ చర్యలు విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో ఎంతో దోహదపడుతున్నాయి.ఈ కార్యక్రమంలో ఎన్‌సిసిఎల్ చైర్మన్ లయన్ డాక్టర్ సిఎంఏ దుర్గాప్రసాద్, గవర్నర్ లయన్ ఏ. అమర్నాథ్ పాల్గొన్నారు.

పండిత అగ్రగణ్యేశ్వరుడు రఘునాథశర్మ : ఆచార్య ఎల్లూరి శివారెడ్డి

నాంపల్లి, జనవరి 7 ప్రభాతవార్త : సంస్కృతాంధ్ర భాషా సాహిత్యాల రంగాలలో అసాధారణ పాండిత్యాన్ని సముపార్జించిన పండిత అగ్రగణ్యేశ్వరుడు ప్రాచార్య శలాక రఘునాథశర్మ అని తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. రఘునాథశర్మ 41 సంవత్సరాలపాటు తెలుగు ఆచార్యుడిగా సేవలందించడమే కాకుండా సంస్కృత, తెలుగు మహాభారతాలపై ప్రత్యేక కృషిచేసిన కొన్ని వేల ప్రసంగాలు, ప్రవచనాలు కావించి తెలుగు సంస్కృతికి నిరుపమాన సేవలందించారని విశదీకరించారు. బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళావేదికలో బుధవారం రాత్రి ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన పరిణతవాణి ఉపన్యాస పరంపరలో రాష్ట్రపతి పురస్కార గ్రహీత, మహామహోపాధ్యాయ ఆచార్య శలాక రఘునాథశర్మ ప్రసంగం కావించారు. కవిత్రయ మహాభారతంలో ధ్వని సిద్ధాంత సమన్వయం అనే అంశంపై పరిశోధనచేసి 1978లో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ స్వీకరించానని, సంస్కృతాంధ్ర వ్యాకరణాలు, ఛందోఅలంకార, కావ్య

రఘునాథశర్మను సత్కరిస్తున్న శివారెడ్డి, చెన్నయ్య, రామమూర్తి, సిల్మానాయక్ తదితరులు

నాటక వాంగ్మయక్షేత్రంలో తన కృషి సాగిందని, ఇప్పటి వరకు 16వేల పుటల సాహిత్య సృష్టి చేశానని వివరించారు. మహామహోపాధ్యాయ, తెలుగు ప్రాచీన సాహిత్య కృషికిగాను రాష్ట్రపతి పురస్కారం వంటి అనేక ప్రతిష్టాత్మక పురస్కారాలు, గౌరవాలు లభించడం సంతృప్తినిచ్చాయని పేర్కొన్నారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య స్వాగతోపన్యాసం చేయగా, సమన్వయకర్త రింగురామమూర్తి, ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యుడు డా. సిల్మానాయక్‌లు పాల్గొన్నారు. చివరిగా అతిథుల చేతుల మీదుగా రఘునాథశర్మను ఘనంగా సత్కరించారు.

మీరు ఎవరికి భయపడొద్దు... మీకు అండగా ఉంటాం : తలసాని శ్రీనివాస్ యాదవ్

సంజీవ రెడ్డినగర్, జనవరి 7 ప్రభాతవార్త : ఇటీవల సనత్ నగర్ లోని దాసారం బస్తీలో గుడిసె వాసులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి తమ గుడిసెలు ఖాళీ చేయాలని కొంతమంది వ్యక్తులు భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బుధవారం అధికారులతో కలిసి దాసారం బస్తీలో పర్యటించి స్థానిక గుడిసె వాసుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 35 సంవత్సరాల క్రితం బ్రతుకు దెరువు కోసం నగరానికి వచ్చి ఈ ప్రాంతంలో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వీరు నగరంలోని వివిధ ప్రాంతాలలో చెత్తను సేకరిస్తూ పారిశుధ్య నిర్వహణ తో పాటు జీవనోపాధి పొందుతున్నారని చెప్పారు. గుడిసెలు ఏర్పాటు చేసిన స్థలం మాది అని ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు వారు, మాదే ఈ స్థలం అంటూ కొందరు ప్రయివేట్ వ్యక్తులు గుడిసె వాసులను ఖాళీ చేయించే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. మీరు అంతా ఐక్యంగా ఉండాలని, ఎవరికి భయపడాల్సిన పని లేదని స్పష్టం చేశారు. మీకు అన్ని విధాలుగా అండగా ఉంటా

మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

మని, అవసరమైతే మీ తరపున న్యాయపోరాటం కూడా చేస్తామని ప్రకటించారు. మీ ఇల్లు, మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా మీతో పాటు మీ పరిసరాలలోని ప్రజలు కూడా ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అమీర్ పేట సర్కిల్ దీది సుజాత, టౌన్ ప్లానింగ్ ఏసీపీ రమేష్, ఆర్ఐ. సుధీర్, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, సనత్ నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, దాసారం బస్తీ వాసులు తిరుమలయ్య, తిమ్మన్న, నాయకులు సురేష్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సంతోష్ కుమార్, ఖలీల్, శేఖర్, రాజేష్ ముదిరాజ్, జమీర్ తదితరులు ఉన్నారు.

బాధిత ఖైదీలకు న్యాయ సహకారం

-అక్రమ, తప్పుడు కేసుల న్యాయ పోరాట సమితి

ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మహర్షి తదితరులు

హైదరాబాద్, జనవరి 7,ప్రభాతవార్తః
వివిధ తప్పుడు కేసుల్లో ఇరుకున్ని న్యాయస్థానాల్లో కొట్లాడలేని వారికి తమ సమితి ఆధ్వర్యంలో న్యాయ సహకారం చేస్తామని అక్రమ, తప్పుడు కేసుల న్యాయ పోరాట సమితి అధ్యక్షులు బొట్ల మహర్షి తెలిపారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అకారణంగా, తప్పుడు కేసులలో జైళ్లలో మగ్గుతున్న పేద కుటుంబాలకు చెందిన ఖైదీల విషయాలను వివరిస్తూ రాసిన "ది ఏజ్ ఆఫ్ 14 టు 25 ప్రొటెక్ట్ యువర్ లైఫ్" అనే పుస్తకాన్ని ఈ నెల 20న బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పద్నాలుగు ఏళ్ల వయసు నుండి 25 ఏళ్ల లోపు వయసు వారు క్రైమ్ విషయంలో బాదితులుగా మారుతున్నారని, వారికి అవగాహన కలిగించే విధంగా ఈ పుస్తకం ఉండనుందన్నారు. షూరిటీకి డబ్బులు లేక కొన్నేళ్ల నుండి అకారణంగా జైళ్లలో మగ్గుతున్న 50 మందిని విడుదల చేయించిన హైకోర్టు అడ్వకేట్ నాగేశ్వరరావు పూజారి వంటి వారిని సన్మానించడమే కాకుండా అన్యాయంగా బాదితులుగా ఉన్న వారికి న్యాయ సహాయం అందించడానికి సమితిని సంప్రదించవచ్చని తెలిపారు. మొత్తం 400 మంది బాధితులతో ఈ సమితిని ఏర్పాటు చేసినట్లు మహర్షి తెలిపారు. ఈకార్యక్రమంలో నరేష్, శ్రవణ్, సురేందర్, రాజు, రమేష్, చందు, నందయ్య, నరేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పని చేసిన వారికే పదవులు ఇవ్వాలి

సమావేశంలో పాల్గొన్న హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు సయ్యద్ ఖాలీద్ సైపుల్లా,సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్,

చార్మినార్,జనవరి 7 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికే హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటిలో పదవులు ఇవ్వాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు,చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంఛార్జి కె.వెంకటేష్ అన్నారు.చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమావేశం మంగళవారం రాత్రి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముజీబుల్లా షరీఫ్ ఆధ్వర్యంలో జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు సయ్యద్ ఖాలీద్ సైపుల్లా,పరిశీలకులు జావిద్,సుబ్రమణ్యంలను వెంకటేష్ శాలువ కప్పి సన్మానించారు.ఈ సందర్భంగాహైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు సయ్యద్ ఖాలీద్ సైపుల్లా మాట్లాడుతూ పాతబస్తీలో పార్టీ కోసంకష్టపడి పని చేసే వారికే జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యవర్గంలో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేష్ బాబు, జి.శ్రీనివాస్,పురుషోత్తం గుప్త,శైలేందర్,అస్లాం షరీఫ్, హైదర్ జాఫ్రీ పలువురు నాయకులు పాల్గొన్నారు.

బాలికలను వేధించిన ప్రభుత్వ ఉద్యోగి అరెస్ట్

జూబ్లీహిల్స్, జనవరి 7, ప్రభాతవార్తః మైనర్ బాలికలను వేధించిన సంఘటనలో నిందితుడైన ఒక ప్రభుత్వ ఉద్యోగిని పంజాగుట్ట పోలీసులు అరెస్ట్ చేశారు. పంజా గుట్ట పోలీసుల కథనం ప్రకారం.. ఎర్రమంజిల్ మెట్రో స్టేషన్ సమీపంలో ఇద్దరు మైనర్ బాలికలను అడ్డగించి వారిని అశ్లీల ప్రశ్నలు వేయడమే కాకుండా గుర్తుతెలి యని వ్యక్తి వేధింపులకు గురిచేసిన విషయం ప్రభాతవార్త పాఠకులకు విదితమే. ఈ సంఘటనపై బాలికలు నేరుగా పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే విచారణ చేపట్టిన పంజాగుట్ట పోలీసులు సీసీ కెమెరాల్లో నమోదైన వాహన నంబరు ఆధారంగా నిందితుడిని గుర్తించారు. ఎర్రమంజిల్‌లోని ఈఎన్‌సీ విభాగంలో ఛీఫ్ ఇంజనీర్‌గా అడ్మినిస్ట్రేషన్ విభాగంలో విధులు నిర్వర్తించే అల్తాఫ్‌గా గుర్తించారు. అతన్ని బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

సిపిఆర్‌పై జెహెచ్‌పిఎస్‌లో విద్యార్థులకు అవగాహన

సీపీఆర్ విధానాన్ని విద్యార్థులకు చూపుతున్న వైద్యురాలు.

జూబ్లీహిల్స్, జనవరి 7, ప్రభాతవార్తః
జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్(జేహెచ్‌పీఎస్)లో కార్డియోపల్మోనరీ రిసిసిటేషన్(సీపీఆర్)పై కార్యశాల నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించే తీరును విద్యార్థులకు ఇక్కడ ప్రయోగాత్మకంగా చేసి చూపారు. స్టార్ ఆసుపత్రికి చెందిన వైద్యులు డాక్టర్ వీరేష్, డాక్టర్ సాక్షి, డాక్టర్ మౌనిక,డాక్టర్ ఫర్హా,అపోలో ఆసుపత్రికి చెందిన డాక్టర్ అనీల్‌కుమార్ ఈకార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యార్థులకు సీపీఆర్ చేసే విధానాన్ని వైద్యులు దగ్గరుండి చేసి చూపారు.

హిందూ శ్మశాన వాటిక అభివృద్ధికి కృషి : ఎంపి ఈటల రాజేందర్

కంటోన్మెంట్, జనవరి 7 ప్రభాతవార్తః
జి.ఎం. అంజయ్య మెమోరియల్ హిందూ శ్మశాన వాటిక కమిటీ సభ్యులు దహన వాటికల నిర్మాణానికి సంబంధించిన అంచనాలు, 3డి డిజైన్లను కంటోన్మెంట్ నేతలు మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్‌కు సమర్పించారు. కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు, వైస్ ప్రెసిడెంట్ సదా కేశవరెడ్డి ఆద్వర్యలో వాటిని అందజేశారు. ఈ ప్రతిపాదనలో చిన్నతోకట్ట, జి.ఎం. అంజయ్య మెమోరియల్ హిందూ శ్మశాన వాటికలో 6 దహన వాటికలు, అలాగే న్యూ బౌన్‌పల్లి, ఓల్డ్ ఎయిర్‌పోర్ట్ రోడ్‌లోని హిందూ శ్మశాన వాటికలో (వార్డు నెం.1) 2 దహన వాటికల నిర్మాణం ఉన్నాయి. పనులు తక్షణమే ప్రారంభించేందుకు, ఈటల రాజేందర్ ఎంపీఎల్యాడ్స్ నిధుల నుంచి రూ.20.00 లక్షల మొత్తాన్ని మంజూరు చేశారు. ఈ నిధులు పై పేర్కొన్న హిందూ శ్మశాన వాటికలలో దహన వాటికల నిర్మాణానికి వినియోగించబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా నేతలు ఈటల రాజేందర్‌ను శాలువా కప్పి సత్కరించారు

క్రీడా పోటీలలో విజయం సాధించాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

క్రికెట్ పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్, జనవరి 7 ప్రభాతవార్తః
అంబర్‌పేట్‌లో క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శ్రీలంక, మలేసియా, దుబాయ్, నేపాల్ దేశాలతో పాటు దేశంలోని 12 రాష్ట్రాలు పాల్గొంటున్న టోర్నమెంట్‌ను అంబర్‌పేట్ వాటర్ వర్క్స్ గ్రౌండ్‌లో (జనవరి 7నుంచి10) 19 వ రాజీవ్ గాంధీ అండర్ 19 గి20 క్రికెట్ ఇంటర్నేషనల్ ఛాంపియన్ షిప్ 2026 పోటీలను ప్రారంభించారు.కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజహరుద్దీన్, హైదరాబాద్ క్రికెట్ ఫెడరేషన్ అధ్యక్షుడు వి.హనుమంత రావు, అంబర్ పేట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రోహిన్ రెడ్డి, కార్పోరేషన్ ఛైర్మన్ లు ఫహిమ్ ఖురేషి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి, మెట్టు సాయి కుమార్‌లతో కలసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేసి క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించి టోర్నమెంట్ ను ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపి,ఇంత భారీ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్న హైదరాబాద్ క్రికెట్ ఫెడరేషన్ ను అభినందించారు.

గంగపుత్ర జాతి రాజకీయంగా ఎదగాలి : మెట్టు సాయి కుమార్

చిక్కడపల్లి జనవరి 7 (ప్రభాతవార్త) : గంగపుత్ర చైతన్య సమితి ఏడవ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర అధ్యక్షతన గంగపుత్ర సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ లకు ఆత్మీయ సన్మాన సభ ఘనంగా జరిగింది. స్టీరింగ్ కమిటీ చైర్మన్ పూస సత్యనారాయణ గంగపుత్ర విచ్చేసిన బంధువులకు అతిథులను, మండల, జిల్లా, రాష్ట్ర గంగపుత్ర నాయకులను ఆహ్వానించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా గంగపుత్రులు రాజకీయ చైతన్యంతో పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసినందుకు అభినందనలు తెలిపారు. ఓడిన వారికి అనుభవంగా తీసుకుని భవిష్యత్తులో మరింత ఎదిగేందుకు కృషి చేయాలని,గెలిచిన వారు దొరికినటువంటి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే అత్యంత వెనుకబడిన సంచార,అర్థ సంచార, బిక్షాటన కులాలున్న బీసీ ఏ రిజర్వేషన్ కేటగిరీలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా బలంగా ఉన్నటువంటి ఇతర కులాలను బీసీ ఏ రిజర్వేషన్ కేటగిరీలో చేర్చవద్దని కోరారు. తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయి కుమార్ మాట్లాడుతూ గంగపుత్ర జాతి రాజకీయంగా ఎదగాలని, ఎన్నికల్లో పోటీ చేయడానికి ముందుకు వచ్చే వారికి అండగా ఉంటానని,గెలిచిన వారికి శుభాకాంక్షలు పోటీ చేసిన వారికి అభినందనలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయి కుమార్

తెలంగాణ గంగతెప్పోత్సవ కమిటీ అధ్యక్షులు మల్కు మహేందర్ బాబు, బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, బీసీ పొలిటికల్ ఫ్రంట్ అధ్యక్షులు బాలరాజు గౌడ్, స్టీరింగ్ కమిటీ చైర్మన్ పూస సత్యనారాయణ గంగపుత్ర, ప్రధాన కార్యదర్శి కైరంకొండ నర్సింగ్ గంగపుత్ర, ఉపాధ్యక్షులు చింతకింది రవి గంగపుత్ర, రాచకట్ల దీపక్ గంగపుత్ర,పూస శ్రీనివాస్ గంగపుత్ర, కోశాధికారి మానుకొల సురేష్ గంగపుత్ర, కార్యదర్శి ఎర్రబోయిన ప్రవీణ్, కుంట ప్రవీణ్ గంగపుత్ర, పూస రవి గంగపుత్ర శ్రీకాంత్ గంగపుత్ర ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షులు చెర్క అంజయ్య గంగపుత్ర, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కన్వీనర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉట్నూర్ బాలయ్య గంగపుత్ర , సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బిజ్జి రాజయ్య గంగపుత్ర, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సిరికొండ రవీందర్ గంగపుత్ర, దావెల రవి గంగపుత్ర, గాజె నరేష్ గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

మింట్‌కాంపౌండ్‌లో ఎస్సీఎస్టీ ఉద్యోగుల నిరసన

పిఎన్‌సి మీటింగ్ అంశాలను అమలు చేయాలని డిమాండ్

హైదరాబాద్, జనవరి 7,ప్రభాతవార్త:
ఎస్సీ,ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సమస్యలను యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ మింట్ కాంపౌండ్‌లోని టీజీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం ఎదుట తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లంచ్ అవర్ నిరసన కార్యక్రమం నిర్వహించారు. గతంలో జరిగిన పి.ఎన్.సి సమావేశాల్లో అంగీకరించిన అంశాలను ఇప్పటికీ అమలు చేయకపోవడంతో ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని టిజిఎస్పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షుడు ఆనంద్ బాబు తెలిపారు. ఈ నేపథ్యంలో యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేసినట్లు వెల్లడించారు. ప్రమోషన్లలో రిజర్వేషన్లు, కాన్సీక్వెన్షియల్ సీనియారిటీ అంశాలపై కోర్టు కేసుల్లో కావాలనే జాప్యం జరుగుతోందని ఆరోపించారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు న్యాయమైన పదోన్నతులు కల్పించకపోవడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. ఆర్టిజన్లపై వివక్షపూరిత చర్యలు, సస్పెన్షన్లు కొనసాగుతున్నాయన్నారు. 2004కు ముందు నియామకులైన ఉ

గోశాలలను దత్తత తీసుకునేందుకు ముందుకురావాలి

తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్‌అగర్వాల్

గోవులకు దాణా పంపిణీ చేస్తున్న గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్‌అగర్వాల్

హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త: గోవుల రక్షణతో పాటు గోశాలలను దత్తత తీసుకోవటానికి స్వచ్ఛంధ సంస్థలు ముందుకురావాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్‌అగర్వాల్ పిలుపునిచ్చారు. బుధవారం లయన్స్ ఇంటర్‌నేషనల్ 320డి జంతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నగరంలోని పలు గోశాలలకు దాణాతో పాటు ఖనిజ మిశ్రమాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాచిగూడలోని గోశాల ఫెడరేషన్ కార్యాలయంలో లయన్స్ ఇంటర్‌నేషనల్ జంతు సంక్షేమ శాఖ ఛైర్మన్ ప్రేమ్‌చంద్ మునోత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ ఇమ్లిబన్ గోశాలలో పశువులకు సరైన పోషక ఆహారాన్ని అందించేందుకు ఖనిజ మిశ్రమాన్ని పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంకజ్‌కుమార్ అగర్వాల్, అజయ్‌రాజ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

బహదూర్‌పురా డిప్యూటీ ఐఓఎస్‌గా కుల్దీప్ కౌర్ బాధ్యతలు

డిప్యూటీ ఐఓఎస్ కుల్దీప్ కౌర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

చాంద్రాయణగుట్ట, జనవరి 7, ప్రభాతవార్త : పాఠశాల విద్యాశాఖ బహదూర్‌పురా మండలం-2 డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ (డిప్యూటీ ఐఓఎస్)గా బుధవారం బాధ్యతలు స్వీకరించిన చార్‌మహల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుల్దీప్ కౌర్‌ను పీఆర్‌టీయు నేతలు ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఎం.సోమిరెడ్డి ఈనెల 3న ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. మండల అధ్యక్షులు మేరాజ్ సుల్తానా, ప్రధాన కార్యదర్శి సైరాబాను, జిల్లా బాధ్యులు మందడి వెంకటరెడ్డి, బి.నాగేశ్వర్‌రావు, బలవంత్‌రెడ్డి, సురేష్ తదితర ఉపాధ్యాయులు ఆమెను శాలువ, పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కుల్దీప్ కౌర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు మరింత బలపేతం కాగలవని ఆకాంక్షించారు.

ఆకునూరి మురళికి టీఆర్‌టీఎఫ్ 2026 డైరీ అందజేత

ఆకునూరి మురళికి టీఆర్‌టీఎఫ్ డైనందినిని అందజేస్తున్న కటకం రమేష్, ప్రతినిధులు

చాంద్రాయణగుట్ట, జనవరి 7, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్) ఆధ్వర్యంలో ముద్రించిన 2026 సంవత్సర క్యాలెండర్, డైనందినిని బుధవారం ఆ సంఘం అధ్యక్షులు కటకం రమేష్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం తెలంగాణ విద్యా కమిటీ చైర్మన్ ఆకునూరి మురళిని తన కార్యాలయంలో కలిసి అందజేశారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ డైరెక్టర్ శ్రీహరికి, హైదరాబాద్ జిల్లా రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఎం.సోమిరెడ్డిలను సైతం వారివారి కార్యాలయాలలో కలిసి నూతన సంవత్సర డైరీని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీవాటి శ్రీనాథ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.విజయ భాస్కర్, కోశాధికారి సగరం మీనాకుమారి, బహదూర్‌పురా మండల అధ్యక్షులు టి.జె.శ్రీధర్ పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

చెక్కులు అందజేస్తున్న కిషోర్‌రెడ్డి

దుండిగల్, జనవరి 7 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 293,294 డివిజన్‌ల పరిధిలోని పలువురు లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్కులను బుధవారం కాంగ్రెస్ పార్టీ యువనాయకులు కిషోర్‌రెడ్డి తన కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం కోసం ఎన్నడూ లేని విధంగా సిఎం సహాయనిధి ద్వార ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోట్లాది రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావలి గణేష్, నాయకులు సాదుయాదవ్, ఆకుల ప్రేమ్‌కుమార్, రచ్చనాయక్, నాగరాజు, లబ్దిదారులు పాల్గొన్నారు.

జ్యోతిరావుపూలే పార్కుగా మార్చాలని ఎమ్మెల్యే దానంకు వినతి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న కమిటీ సభ్యులు. చిత్రంలో మహేష్‌యాదవ్ ఉన్నారు.

జూబ్లీహిల్స్, జనవరి 7, ప్రభాతవార్తః
ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖైరతాబాద్ డివిజన్ ప్రసాద్ ఐమాక్స్ థియేటర్ వద్ద ఉన్న లేక్ వ్యూ పార్క్‌లో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహ ఆవిష్కరణ నేపథ్యంలో పార్క్ పేరు మహాత్మ జ్యోతిబాపూలే పార్కుగా పేరు మార్చాలని ఖైరతాబాద్ ఎమ్మెలేయ దానం నాగేందర్‌కు వినతిపత్రం సమర్పించారు. లేక్ వ్యూ పార్క్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్,ఉపాధ్యక్షులు ఓదులు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్, ప్రధాన కార్యదర్శి శంకర్, కోర్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా లేక్ వ్యూ వద్ద జరుగుతున్న పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతోపాటు కమిటీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేష్ యాదవ్, జ్వాల ప్రవీణ్, మాజీ కార్పొరేటర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కల్చరల్ పాలసీపై ఆలోచనాత్మక చర్చ

జూబ్లీహిల్స్, జనవరి 7, ప్రభాతవార్తః
తెలంగాణ రాష్ట్రానికి సమగ్ర సాంస్కృతిక విధానం రూపొందించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై విశ్వనాథ సాహిత్య పీఠం ఆధ్వర్యంలో విశ్వనాథ అధ్యయన వేదికలో ఆలోచనాత్మక చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుభాషణ్ రెడ్డి అధ్యక్షత వహించారు. చర్చలో సినీ నటుడు, కవి, రచయిత, దర్శకుడు తనికెళ్ల భరణి, ప్రఖ్యాత సామాజిక శాస్త్రవేత్త డా. హరగోపాల్, డా. అనంత పద్మనాభ రావు, డా. నాగసూరి వేణుగోపాల్, పత్రికా సంపాదకులు రామచంద్రరావు, తెలుగు అకాడమీ మాజీ సంచాలకులు కె. యాదగిరి, రాఘవాచారి, భక్తవత్సల్, ప్రొఫెసర్ జి. అజయ్, ప్రొఫెసర్ వి.ఎస్. ప్రసాద్ బాలస్వామి, హరిప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ, సాంస్కృతిక విధానాన్ని ప్రభుత్వం నిర్ణయించడం సరికాదని, పౌరసమాజం దాన్ని నిర్దేశించాల్సిన అవసరం ఉందన్నారు. సంస్కృతి అనేది విస్తృతమైన భావన అని, తెలంగాణ పోరాట సంస్కృతి, ఉద్యమ సంస్కృతి వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని విధానం రూపకల్పన జరగాలని సూచించారు. ఏ విధానమైనా మానవీయ విలువలతో ముడిపడి ఉండాలన్నారు. సంస్కృతి గురించి మాట్లాడేటప్పుడు విలువలను విస్మరించరాదని డా. వెల్చాల కొండలరావు అన్నారు. ప్రభుత్వానికి సంస్కృతి విషయంలో చేయగలిగేది చాలా పరిమితమేనని, సమాజమే దానిని ముందుకు నడిపించాలన్నారు. ప్రస్తుతం దేశంలో విద్వేష రాజకీయాలు పెరుగుతున్నాయని, వాటికి ప్రత్యామ్నాయంగా సాంస్కృతిక విలువలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని రామచంద్ర మూర్తి అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక సంస్కృతి విధానం రూపొందించాలన్న ఉద్దేశ్యంతో సినీ దర్శకుడు బి. నర్సింగ్‌రావుకు బాధ్యత అప్పగించిందని, ఆయన తెలంగాణ సమగ్ర సాంస్కృతిక విధానం-ప్రతిపాదన పేరుతో ఒక విస్తృతమైన పత్రాన్ని సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించారన్నారు. ఈ డాక్యుమెంట్‌పై వివిధ రంగాలకు చెందిన ప్రముకుల అభిప్రాయాలను సేకరించగా ఈ పత్రంలో ప్రతిపాదనలు స్థూలంగా ఉన్నాయని, మరింత సూక్ష్మమైన సమాచారం జోడిస్తే ఇది సమగ్రంగా మారుతుందని భావించిన విశ్వనాథ సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ వెల్చాల కొండలరావు పలు దశలలో నిపుణులతో చర్చలు నిర్వహించారన్నారు. యాదగిరి మాట్లాడుతూ.. ఇప్పటికే ఆల్ ఇండియా రేడియో మాజీ డీజీ అనంతపద్మనాభరావు, దూరదర్శన్‌కు సంబంధించిన అంశాలపై ఓలేటి పార్వతీశం, మాజీ సంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, అకాడమీ మాజీ డైరక్టర్ కె. యాదగిరితో చర్చలు జరిపినట్లు తెలిపారు. సాంస్కృతిక విధానంలో విద్యకు కీలక ప్రాధాన్యత ఇవ్వాలని పలువురు వక్తలు సూచించారు. మార్కులు, ర్యాంకులకే పరిమితమైన నేటి విద్యావిధానంలో విలువలతో కూడిన విద్య కనుమరుగవుతోందని, వేమన, సుమతి శతకాలు, ఇతిహాసాలు, పురాణాల ద్వారా పిల్లలకు నైతిక విలువలు నేర్పాల్సిన అవసరం ఉందన్నారు.సినిమాల విషయానికి వస్తే, హింస, అసభ్యత పెరిగిపోయాయని, కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమాలకు ప్రభుత్వ ప్రోత్సాహం అవసరమని అభిప్రాయపడ్డారు. మంచి సినిమాలకు పన్ను రాయితీలు, సబ్సిడీలు ఇవ్వాలని సూచించారు. దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో ప్రాధాన్యత తగ్గిపోతున్న నేపథ్యంలో, వాటి అస్తిత్వాన్ని కాపాడేలా ప్రత్యేక విధానాలు అవసరమన్నారు. తెలంగాణకు చెందిన పురాతన కళారూపాల పరిరక్షణకు డాక్యుమెంటేషన్ అత్యవసరమని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వానికి అదనపు సమాచారం పంపించడమే లక్ష్యంఈ సమావేశాల్లో వచ్చిన సూచనలు, సలహాలను సమీక్షించి, ఆయా రంగాలకు సంబంధించిన పత్రాలను ఒకచోట చేర్చి బి. నర్సింగరావు రూపొందించిన సాంస్కృతిక విధాన పత్రానికి అదనపు సమాచారంగా జోడించి ప్రభుత్వ పరిశీలనకు పంపడం లక్ష్యమని డా. వెల్చాల కొండలరావు తెలిపారు.

తెలంగాణ కల్చరల్ పాలసీపై చర్చలో పాల్గొన్న జస్టిస్ సుభాషణ్‌రెడ్డి, తనికెళ్ల భరణి, హరగోపాల్ తదితరులు.

-విశ్వనాథ సాహిత్య పీఠం ఆధ్వర్యంలో మేధావుల సమావేశం

పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి : టిఎస్‌జిఆర్‌ఈఎ

హరిబౌలిలో జరిగిన ఆల్ ఇండియా పెన్షనర్స్ దినోత్సవంలో పెన్షనర్లు

చాంద్రాయణగుట్ట, జనవరి 7, ప్రభాతవార్త : ఆల్ ఇండియా పెన్షనర్స్ దినోత్సవాన్ని బుధవారం టీఎస్‌జీఆర్‌ఈఎ చాంద్రాయణగుట్ట యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. హరిబౌలి శ్రీ అక్కన్నమాదన్న ప్రార్థనా మందిరంలో జరిగిన సమావేశంలో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు సుభాక్ చంద్ మార్వాడీ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులందరూ హెల్త్‌కార్డుల కోసం కృషి చేయాలన్నారు. ఫైనాన్స్ సెక్రెటరీ అనిరుధరావు సాథే మాట్లాడుతూ చాంద్రాయణగుట్ట, మొఘీంగల్లిలో ఉన్న ఏపీపీఓ కార్యాలయాలను ఇతర ప్రాంతాలకు మార్చాలని చూస్తున్నారని, ప్రస్తుతం కార్యాలయం ఉన్న సమీప ప్రభుత్వ భవనాలలోకి మార్చాలని కోరారు. టీఎస్‌జీఆర్‌ఈఎ హైదరాబాద్ జిల్లా శాఖ దృష్టి సారించి డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్, ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. టీఎస్‌జీఆర్‌ఈఎ హైదరాబాద్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి నర్సింహాచారి మాట్లాడుతూ పెన్షర్లకు రావాల్సిన కరువుబత్యం, బకాయిలు, పిఆర్‌సి, హెల్త్‌కార్డులపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలోనే హెల్త్‌కార్డులు వచ్చే అవకాశం ఉందనే ఆశా భావం వ్యక్తం చేశారు. అనంతరం చాంద్రాయణగుట్ట యూనిట్లో సీనియర్ పెన్షనర్లు మేణి బాయి, రాంజీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ కార్యదర్శి కిషన్ పర్షాద్ కపూర్, వివిధ ప్రాంతాల నుండి పెన్షనర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి : కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి,జనవరి 7 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్,శ్రీరామ్‌నగర్,వెంకటేశ్వర కాలనీలో బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, జిహెచ్‌ఎంసి,వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పర్యటించారు.నూతన సిసి రోడ్డు పనులను ఆయన పరిశీలించారు.వెంకటేశ్వర కాలనీలో చెడి పోయిన సిసి రోడ్డు గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు..రహదారుల పనులు నిర్ణీత సమమంలో పూర్తి చేయాలని కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

నాలుగో తరగతి ఉద్యోగవ్యవస్థను నిర్వీర్యంచేసే యత్నాలు : దాస్యనాయక్

నాంపల్లి, జనవరి 7 ప్రభాతవార్త : రాష్ట్రంలో నాలుగో తరగతి ఉద్యోగుల వ్యవస్థను నిర్వీర్యం చేసే యత్నాలు జరుగుతున్నాయని తెలంగాణ రాష్ట్ర నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దాస్యనాయక్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యోగభవన్‌లో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నూతన సంవత్సరం 2026 క్యాలెండర్‌ను దాస్యనాయక్ టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ తదితర నాయకులతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా 60వేలకుపైగా నాలుగో తరగతి ఉద్యోగులు ఉండేవారని, ప్రస్తుతం 30వేలకి తగ్గించేశారన్నారు. ఉద్యోగుల నియామకాలు జరగడం లేదని వాపోయారు. తమపట్ల చిన్నచూపు ఏమాత్రం తగదని, విధి నిర్వహణలో ఉండగానే చనిపోయిన ఉద్యోగుల వారి పిల్లలకు వారసత్వం ఉద్యోగాలూ ఇవ్వకపోవడంతో వేల సంఖ్యలో కిందిస్థాయి పోస్టులు ఖాళీగా ఉండడంతోపాటు ఉన్నవారిపై అధికభారం పడిందని దాస్యనాయక్ వివరించారు. అనుభవం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రమోషన్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేనీ, నగర అధ్యక్షుడు కె.శ్రీకాంత్, తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఖాదర్‌బిన్ హసన్, సహాధ్యక్షుడు రాజేందర్, కోశాధికారి ధన్‌రాజ్, నగర అధ్యక్షుడు పి.లక్ష్మణ్‌రావు, కార్యదర్శి అతిఖ్ మహమ్మద్‌పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కృష్ణవేణి, అంజమ్మ, మణిలా, పద్మ, భాగ్య, రేణుక, అనీత తదితర పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దాస్యనాయక్, జగదీశ్వర్, ముజీబ్, శ్రీకాంత్, ఖాదర్, రాజేందర్, ధన్‌రాజ్, కృష్ణవేణి, అంజమ్మ, పద్మ, రేణుక తదితర నాయకులు

ఎస్సీ వర్గీకణ చట్టాన్ని రద్దు చేయాలి : డిబిపి

సైఫాబాద్, జనవరి 7 ప్రభాతవార్త:
ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులకు వ్యతిరేకంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఎపిలో కూటమి ప్రభుత్వం చేసిన వర్గీకరణ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవారి వడ్లమూరి కృష్ణస్వరూప్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశలో ఆయన మాట్లాడుతూ ఆర్టికల్ 341ని పార్లమెంట్‌లో సవరించకుండా వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు లేనప్పటికి ఉప వర్గీకరణ రాష్ట్రాలు చేసుకునే సమయంలో అమికబుల్ సర్వే చేయాలని, ప్రస్తుతం ఎస్సీ కుల ఉపకులాల జనాభా లెక్కలు, వారి విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబాటు తనం ప్రాతినిధ్యం అవకాశాలను పరిగణంలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు తమ జడ్జిమెంట్‌లో స్పష్టంగా పేర్కొన్నప్పటికి రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఏమి చేయకుండా ఎస్సీ జాబితాలోని 58 కులాలను దెబ్బతీశాయని ఆయన ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వాల తీరులకు వ్యతిరేకంగా మార్చి 31న చలో హైదరాబాద్, చలో అమరావతి పేరిట మాలలు పెద్ద ఎత్తును ఉద్యమిస్తారని ఆయన హెచ్చరించారు.సమావేశంలో మాల మహానాడు నాయకులు జెఎన్ రావు, దేవేందర్ పాల్గొన్నారు..

డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణకు ప్రాధాన్యత

పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

అల్వాల్, జనవరి 7 ప్రభాతవార్త: డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని దేవుని అల్వాల్‌లో నిర్మాణంలో ఉన్న డ్రైనేజీ పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని అధికారులను కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో జలమండలి సిబ్బంది శేఖర్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

9న రవీంద్రభారతిలో ఫినాలే వేడుకలు

సైఫాబాద్, జనవరి 7 ప్రభాతవార్త: మాతృదేశంపై ఉన్న ప్రేమతో సేవా, సంస్కృతి, సమానత్వం అనే మూడు లక్ష్యాలతో పలు సేవా కార్యక్రమాలు అమెరికా తెలుగు అసోసియేషన్ (మాటా) ఆధ్వర్యంలో ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించడం జరిగిందని అసోసియే షన్ తెలిపింది. ఇందులో భాగంగా ఈ నెల 9వ తేదీన రవీంద్రభా రతిలో మాటా గ్రాండ్ ఫినాలే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇందుకు సంబంధించి బ్రోచర్‌ను ఆ సంస్థ ప్రతినిధులు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సమావేశంలో మాటా ప్రతినిధులు విజయభాస్కర్ కలాల్, డా.విజయ్‌భాస్కర్ బోల్గాం, మల్లిక్‌రావు బోల్లా, శ్రీధర్ గుడలా తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పని చేస్తున్న ఎమ్మెల్యే : కార్పొరేటర్

మీడియా సమావేశంలో కార్పొరేటర్

అల్వాల్, జనవరి 7 ప్రభాతవార్త: మల్కాజిగిరి నియోజకవర్గంలో రైల్వేకు సంబంధించిన పనులు పూర్తి చేసే అంశంలో ఎమ్మెల్యే చిత్తశుద్ధితో పని చేస్తున్నారని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల బిజెపి నాయకులు ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం పట్ల కార్పొరేటర్‌తో పాటుగా బిఆర్‌ఎస్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గాన్ని రైల్వే చక్ర బందం నుంచి విముక్తి కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఎన్‌ఓసిలు ఇప్పించడంలో కీలక పాత్ర వహించారని పేర్కొన్నారు. ఎంపిగా ఉండి ఈటెల రాజేందర్ మల్కాజిగిరి పార్లమెంటరీ నియోకవర్గానికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని కోరారు. బోయిన్‌పల్లి నుంచి మెడ్చెల్ ఫ్లైఓవర్, ఆర్‌యుబిలు ఎందుకు పూర్తి చేయలేదని, అదే విధంగా ఉప్పల్ నుంచి నారాపల్లి వరకు ఫ్లైఓవర్ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో రైల్వే ప్రాజెక్టులలో కదలిక ఎమ్మెల్యే కృషి ఫలితమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నేతలు డోలి రమేష్, అనీల్ కిషోర్, శ్రీధర్ గౌడ్, శోభన్, పరమేష్, పవన్,యాదగిరి, మోసిన్, సులోచన, సరిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దక్షిణ మధ్య రైల్వే స్టెనోగ్రాఫర్ల అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం

తార్నాక, జనవరి 7 ప్రభాతవార్త :
స్టెనోగ్రాఫర్లు దైవంగా భావించే సర్ ఐజాక్ పిట్‌మన్ స్మారకార్థం బుధవారం సికింద్రాబాద్‌లోని రైల్వే క్రీడా ప్రాంగణంలో (ఆర్‌ఎస్‌సి)లో దక్షిణ మధ్య రైల్వే స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ చారిత్రాత్మక వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఎన్.ఎఫ్.ఐ.ఆర్, ఎస్.సి. ఆర్.ఇ.ఎస్ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం. రాఘవయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జోనల్ అధ్యక్షులు టి. అనిల్ కుమార్, జోనల్ కార్యదర్శి జె. రామకృష్ణ నాయకత్వంలో సర్వసభ్య సమావేశం జరిగింది. డాక్టర్ ఎం.రాఘవయ్య ఈ వార్షిక సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు. దశాబ్దాలుగా స్టెనోగ్రాఫర్ల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ఏడుగురు ప్రముఖ స్టెనోగ్రాఫర్లకు"జీవితకాల సాఫల్య పురస్కార జ్ఞాపిక", సన్మాన పత్రాన్ని ఈ సంధర్భంగా అందజేసి సత్కరించారు.

మాట్లాడుతున్న డా.మల్లిరాఘవయ్య

CLASSIFIEDS (వార్త VAARTHA CLASSIFIEDS)

TO LET OR RENT

★ Ground Floor 3 Shops for Rent 350 sft each, Abids Main Road 30,000 each 7416393362. Parking available.

(Ro.No.37445)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ (GHMC)
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, జల్‌పల్లి సర్కిల్-17, జల్‌పల్లి,
హైదరాబాద్, ఇ-మెయిల్: mc.jalpally@gmall.com

కొటేషన్ ప్రకటన

కొటేషన్ ప్రకటన నం. EE/JLPY/GHMC/2025-26/01, తేది: 07.01.2026

సీల్డ్ కొటేషన్‌లు పేరొందిన సంస్థల నుండి 09.01.2026న లేదా ముందు మ.12.00 గం. వరకు దిగువ సంతకందారునికి చేరేటట్లుగా కోరబడుతున్నవి. కొటేషన్ 09.01.2026న లేదా ముందు మ.12.00 గం. వరకు స్వీకరించబడి మరియు వాటిని మ.12.30 గం. వద్ద అదే రోజున తెరవబడును. కార్యాలయ వేళలలో ఇతర ప్రత్యేక వివరణలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నుండి పొందవచ్చును. **క్ర.సం., ఐటమ్ యొక్క వివరణ, యూనిట్, మొత్తం:** 1) స్టికింగ్, గమ్ వంటి మెటీరియల్స్ మరియు స్టిచింగ్ అన్ని ఛార్జీలు వగైరా కలుపుకొని, పూర్తిగా కలుపుకొని ఎర్ర తివాచీ యొక్క సరఫరా మరియు ఫిక్సింగ్, 1, చ.అ. –, 2) అద్దె ప్రాతిపదికనపై అన్ని ఛార్జీలు వగైరా కలుపుకొని డే లైట్స్ యొక్క ఏర్పాటు పూర్తిగా, 1, ఒక్కొక్కటి, 3) అద్దె ప్రాతిపదికనపై అన్ని ఛార్జీలు వగైరా కలుపుకొని సీరియల్ లైట్స్ యొక్క ఏర్పాటు పూర్తిగా, 1, ఒక్కొక్కటి, 4) అద్దె ప్రాతిపదికనపై అన్ని ఛార్జీలు వగైరా కలుపుకొని సౌండ్ సిస్టమ్ యొక్క ఏర్పాటు పూర్తిగా, 1, ఒక్కొక్కటి, 5) అద్దె ప్రాతిపదికనపై అన్ని ఛార్జీలు వగైరా కలుపుకొని 62 KV జనరేటర్ యొక్క ఏర్పాటు పూర్తిగా, 1, ఒక్కొక్కటి, 6) అద్దె ప్రాతిపదికనపై అన్ని ఛార్జీలు వగైరా కలుపుకొని పెద్ద టెంట్‌ల ఏర్పాట్లు సమకూర్చుట పూర్తిగా, 1, ఒక్కొక్కటి, 7) అద్దె ప్రాతిపదికనపై అన్ని ఛార్జీలు వగైరా కలుపుకొని సైడ్ వాల్ ఏర్పాట్లు సమకూర్చుట పూర్తిగా, 1, ఒక్కొక్కటి, 8) ప్లాస్టిక్ కుర్చీలకు అద్దె ఛార్జీలు అన్ని ఛార్జీలు వగైరా కలుపుకొని పూర్తిగా, 1, ఒక్కొక్కటి.

నిబంధనలు: 1) 09.01.2026న లేదా ముందు మ.12.00 గం. వరకు కొటేషన్‌లు స్వీకరించబడి మరియు వాటినే GHMC, జల్‌పల్లి సర్కిల్-17, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యొక్క కార్యాలయంలో మ.12.30 గం. వద్ద తెరవబడతాయి. 2) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జల్‌పల్లి వారికి ఏ కారణం చెప్పనక్కర్లేక

శ్రీ కృష్ణ యాదవ సంఘం క్యాలెండరు విడుదల

మల్కాజిగిరి జనవరి 7 ప్రభాతవార్త:
మల్కాజిగిరి కి చెందిన శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆంగ్ల నూతన సంవత్సర 2026 క్యాలెండరును విడుదల చేశారు. మండల్ రాధాకృష్ణ యాదవ్, శివ కుమార్ యాదవ్, బాలరాజు యాదవ్, ముఖ్య అతిథులుగా పాల్గొని క్యాలెండరు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు. 10సంవత్సరాల నుండి నుండి విజవంతంగా యాదవులందరి సహాయ సహకారాలు ప్రజలకు మేలు, సేవ, చేసే కార్యక్రమాలతో పాటుగా, ప్రతి సారి కొత్త క్యాలెండరును విడుదల చేయడం ఆనందగా ఉందని సంఘ సభ్యులు తెలిపారు. ఈ క్యాలెండర్ లో తెలుగు పంచాంగం ఉండనుందని తెలిపారు.

దృష్టి లోపితులకు బ్రెయిలీ లిపి గొప్పవరం

నారాయణరెడ్డిని సన్మానిస్తున్న ఎంఈఓ, వేణు గోపాల్ రెడ్డి

హయత్ నగర్, జనవరి 7 ప్రభాతవార్త :
లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకొని పెద్ద అంబర్ పేట డివిజన్ తట్టిఅన్నారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ జగదీశ్ కుమార్, మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి బ్రెయిలీ చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దృష్టి లోపాలు కల వారి జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన బ్రెయిలీ లిపి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. బ్రెయిలీ లిపి ద్వారా లక్షలాది దృష్టి లోపితులు విద్యను అభ్యసించి స్వావలంబన సాధించారని పేర్కొన్నారు. అనంతరం ప్రత్యేక విద్యా బోధకుడు నారాయణ రెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్య క్రమంలో గెజిటెడ్ ప్రధానోపా ధ్యాయులు రమేష్, కొండల్ రెడ్డి, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి : డిసిపి చైతన్యకుమార్

సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి చైతన్యకుమార్ కి పుష్ప గుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న చౌకి రవికుమార్, జాఫర్ ఇక్బాల్ తదితరులు

మలక్ పేట, జనవరి 7, ప్రభాతవార్త:
ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రశాంతంగా జరుపుకోవాలని సౌత్ ఈస్ట్ జోన్ డిసిపి చైతన్యకుమార్ పేర్కొన్నారు. ఓల్డ్ మలక్ పేట్ కమిటీ సభ్యులు చౌకి రవికుమార్, జాఫర్ ఇక్బాల్ తదితరులు డీసీపీ చైతన్య కుమార్ నీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, రాజేష్, కుర్షిద్ అహ్మద్ పాల్గొన్నారు.

మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు

హయత్ నగర్, జనవరి 7 ప్రభాతవార్త :
పెద్ద అంబర్ పేట డివిజన్ బ్యాంకు కాలనీకి వెళ్లే దారిలో తి1 బేకరీ వెనుక డ్రైనేజీ పైప్ లైన్ పూడుకు పోయి మురుగునీటి ప్రవాహానికి అడ్డు పడుతోంది. మురుగు నీరు రోడ్డుపైకి వస్తు దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారు. స్థానికుల ద్వారా సమస్యను తెలుసుకున్న మాజీ కౌన్సిల ర్ గంట అనుపమ లక్ష్మా రెడ్డి, గోస్కొండ రాజు పరిశుద్ధ్య సిబ్బం దిని పిలిపించి గల్ఫర్ సహాయంతో సమస్య పరిష్కారానికి చర్య లు తీసుకున్నారు.

డ్రైనేజీ సమస్య తెలుసుకుంటున్న లక్ష్మారెడ్డి

మోలాలి దర్గాలో మైనంపల్లి ప్రత్యేక ప్రార్థనలు

మల్కాజిగిరి జనవరి 7 ప్రభాతవార్త:
మోలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో మోలాలి దర్గా వద్ద న్యాజ్ నిర్వహణ మరియు సెర ఎక్కించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైనంపల్లి హనుమంతరావు విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఇన్చార్జి లక్ష్మీకాంత్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ బీకే శ్రీనివాస్ గుండా నిరంజన్ పిట్టల శ్రీనివాస్ సతీష్ కుమార్, ఎస్ ఆర్ ప్రసాద్, పిట్టల నాగరాజు, డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్ వైనాల ప్రవీణ్ సత్యమూర్తి, సంతోష్ రాందాస్ ముదిరాజ్, బాల్ రాజ్ యాదవ్, ఆగమయ్య, ఆశా, రోజా రమణి, ఉమా మహేశ్వరి, సయ్యద్ బాబు షకీల్ తదితరులు పాల్గొన్నారు.

చిత్రగుప్త దేవాలయంను దర్శించుకున్న సతీష్ కుమార్

చిత్ర గుప్త స్వామి దేవాలయంలో కొత్తపల్లి సతీష్ కుమార్ ని సన్మానిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం సుధాకర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు

బోడుప్పల్, జనవరి 7 ప్రభాతవార్త ; కందికల్ గేట్ భాగ్యనగరం చంద్రాయణ గుట్ట లోని చిత్ర గుత్తా స్వామి నాలుగు వందల సంవత్సరాల చరిత్ర కలిగిన దేవాలయం లో ధ్వజస్తంభం కు ప్రొఫెసర్ జయశంకర్ సేవా సమితి చైర్మన్, జనగామ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కొత్తపల్లి సతీష్ కుమార్ దేవాలయ కు రెండు లక్షల రూపాయల చెక్కును చైర్మన్ కు ఇవ్వడం జరిగింది. అనంతరం కొత్తపల్లి సతీష్ కుమార్ కుటుంబ సమేతంగా స్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ అధికారులు, పూజారులు వారికి ఆశీర్వచనం ఇచ్చి ఘనంగా సన్మానించారు. కొత్తపల్లి సతీష్ కుమార్ ధ్వజస్తంభం నిర్మాణానికి కావలిసిన మొత్తం తనే భరించడం గొప్ప విషయం అన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గుర్రం సుధాకర్ రెడ్డి ,ప్రెసిడెంట్ రాకేష్ , గురు స్వామి ,అశోక్ రెడ్డి ,మహేష్ ,హరిచంద్ర నాయక్ , తదితరులు పాల్గొన్నారు

అండాల్ నిలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు : నిర్వాహకులు లక్ష్మీదేవి

మలక్ పేట, జనవరి 7, ప్రభాతవార్త:
ముసారాంబాగ్ లో ని శ్రీ అండళ్ నిలయంలో ఏట్రకలాంగల్ పాశురం, మాతృశ్రీ రిందా దేవి తిరునక్షత్రాన్ని పురస్కరించుకొని పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా రాత్రి 7:30 గంటలకు రింద శరణ్య నాట్యమండలి శ్రీమతి యశోద వారి బృందం ప్రదర్శించిన నాట్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా నిర్వహకులు లక్ష్మీదేవి, రూపా దేవి లు మాట్లాడుతూ ధనుర్మాస ఉత్సవాలను జనవరి 14వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ధనుర్మాస ఉత్సాలలో భాగంగా ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు శ్రీ మాన్ ధరూరి రామానుజాచార్య స్వామి వారితో ప్రవచన కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. జనవరి 8వ తేదీ గురువారం అండాళ్ నిలయంలో దీపోత్సవం, స్వామి, అమ్మవార్లకు కర్పూర నీరాజనం, మంగళ శాసనం, 11వ తేదీ ఆదివారం

శ్రీ అండాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులు రూపాదేవి తదితరులు

ఉదయం అండాళ్ తల్లికి నీరాటోత్సవం, అనంతరం 108 గంగాలములతో అక్కార వడిశల్ విశేష ప్రసాద నివేదన వితరణ కార్యక్రమం, 14వ తేదీ బుధవారం భోగి పండుగ, గోదా కళ్యాణం, సాయంత్రం తిరుప్పావై ఫల శృతి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు

అమెరికాలో హత్యకు గురైన నికిత ఘటనపై స్పందించిన ఈస్ట్‌జోన్ పోలీసులు

తార్నాక, జనవరి 7 ప్రభాతవార్త : అగ్ర రాజ్యం అమెరికాలో ఇటీవల హత్యకు గురైన గొడిశాల నికిత మృతి ఘటనపై ఈస్ట్ జోన్ పోలీసులు స్పందించారు. తార్నాక విజయపురి కాలనీ లో ఉండే వారి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నరసయ్య, ఏసీపీ శశాంక్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రఘు బాబు తదితరులు నికిత తండ్రి ఆనంద్, ఆమె తల్లిని వారి నివాసంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా నికిత మృతి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నికిత అమెరికాకు వెళ్లిన పరిస్థితులు, అక్కడ ఎదురైన పరిణామాలు, ఘటనకు ముందు జరిగిన అంశాలపై సమగ్రంగా ఆరా తీశారు. బాధిత కుటుంబం ఎదుర్కొంటున్న మానసిక వేదనను పోలీసు అధికారులు అర్థం చేసుకొని వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో హైదరాబాద్ పోలీసులు పూర్తిస్థాయిలో అండగా ఉంటారని, కుటుంబానికి ఎలాంటి సహాయం అవసరమైనా

నికిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఈస్ట్‌జోన్ డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నరసయ్య తధితరులు

అందిస్తామని డీసీపీ బాలస్వామి భరోసా ఇచ్చారు. నికిత కుటుంబానికి న్యాయం జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం కల్పించడమే లక్ష్యంగా హైదరాబాద్ పోలీసులు అన్ని కోణాల్లో సహకరిస్తారని, చట్టపరంగా చేయాల్సిన ప్రతి చర్యను పూర్తి చేస్తామని అడిషనల్ డీసీపీ నరసయ్య స్పష్టం చేశారు.

కోహెడను డివిజన్‌గా ప్రకటించాలి : మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

తుర్కయంజాల్ జనవరి 7,ప్రభాతవార్త
తుర్కాయంజాల్‌ను నాలుగు డివిజన్‌లుగా విభజించి, కోహెడను డివిజన్‌గా ప్రకటించాలని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ డిమాండ్ చేశారు. బుధవారం కోహెడ లోని అంబేద్కర్ చౌరస్తా లో బీజేపీ నాయకులు కొత్త రాంరెడ్డి ఆధ్వర్యంలో అఖిలపక్షం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడులు హాజరై మాట్లాడుతూ తుర్కాయంజాల్ మున్సిపాలిటీని దగ్గరలోని ఎల్ బి నగర్ జోన్ లో కలపకుండా దూరంలో ఉన్న శంషాబాద్ జోన్ లో కలపడం ఏంటని ప్రశ్నించారు. కనీసం తుర్కాయంజాల్ ను సర్కిల్ చేయకుండా విస్మరించడం ఎంతవరకు సమంజసమన్నారు. కోహెడను డివిజన్ గా ప్రకటించే వరకు కోహెడ ప్రజలకు అండగా ఉంటామని తెలిపా

రు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు కళ్లెం బాల్ రెడ్డి, మల్లారెడ్డి, బోసుపల్లి ప్రతాప్, బిందు రంగారెడ్డి, కందాల బలదేవ రెడ్డి, ఎలిమినేటి నర్సింహ రెడ్డి, కరాడి శ్రీలతఅనిల్ కుమార్, తూళ్ల నర్సింహ గౌడ్, నోముల కార్తిక్, ప్రేమ్ సాయి, శ్రీనివాస్, బుడ్డ బాబు, బూర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్, బాలాపూర్ డివిజన్ల కాంగ్రెస్ నేతల సమావేశం

సరూర్‌నగర్, జనవరి 7 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలో కొత్తగా ఏర్పాటైన జిహెచ్ఎంసి బడంగ్‌పేట్, బాలాపూర్ డివిజన్లకు సంబంధించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ప్రత్యేక సమావేశం బుధవారం జరిగింది. బడంగ్‌పేట్ బస్టాండ్ చౌరస్తా సమీపంలోని రాళ్ళగూడెం కాంప్లెక్స్‌లో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కీలక సమావేశానికి ముఖ్య నేతలైన టిపిసిసి కార్యదర్శి, సీనియర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే యెల్మేటి అమరేందర్‌రెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కందాడి శ్రీరాంరెడ్డి, భాగ్యనగర్ సొసైటీ పిఏసి మాజీ ఛైర్మన్ బంగారి బాబు, ఎర్ర జైహింద్, పెత్తుల్ల ఆనంద్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, నేనావత్ బాలు నాయక్‌లతో పాటు రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి,

సమావేశంలో యెల్మేటి అమరేందర్‌రెడ్డి, చిగిరింత నర్సింహారెడ్డి తదితరులు

బాల్‌నింగని జంగయ్య, గట్టు బాలకృష్ణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ల కాంగ్రెస్ కమిటీల ఏర్పాటుపై చర్చించి అభిప్రాయాలు తీసుకున్నారు. అయితే పదవులను ఏకగ్రీవం చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో అమృతానాయుడు, బంగారి అశోక్, వల్లపు సుభాన్ యాదవ్, క్యారగారి శ్రీధర్, కుమార్ పాల్గొన్నారు.

ఉప్పల్‌లో రూ.13 కోట్లతో అభివృద్ధి పనులు : రజిత పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్, జనవరి 7 ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పాత గ్రామాలకు మహర్దశ పట్టనుందని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం పాత భరత్‌నగర్‌లో రూ.13.25 కోట్ల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో డివిజన్‌కు భారీగా నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలోని మురికివాడలు, పాత గ్రామాల అభివృద్ధిని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రూ.1.25 కోట్లతో పాత భరత్ నగర్‌లో రూ.1.25 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు చేపడుతున్నామని, కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ, ఇతర పనులు చేపడుతున్నామని తెలిపారు. ఇదే తరహాలో అన్ని డివిజన్ల పరిధిలోని పాత కాలనీలు, మురికివాడలను సైతం అభివృద్ధి చేస్తున్నట్టుగా చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు భూసం రఘునాథ్ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, గొరిగె చిరంజీవి,

ఉప్పల్ భరత్‌నగర్‌లో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

సల్ల రాజేందర్ రెడ్డి, బింగి రమేష్, పి. రాకేష్ రెడ్డి, నరసింహ గౌడ్, బాలరాజు గౌడ్, అన్నపురెడ్డి వెంకటరెడ్డి, దొడ్ల రాజు, తెల్కల రాం రెడ్డి, తెల్కల వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, దాసరి కనకయ్య, తెల్కల సుధాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, కిషోర్, ఓంకార్ ,బింగి రమేశ్ గౌడ్, చంద్ర శేఖర్ రెడ్డి, నవీన్ రామ్, లక్ష్మణ్, కిరణ్ ,విజయ్, కరుణాకర్, హరీష్, బర్ల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

తుల్జా భవానీ మాతను దర్శించుకున్న సబితా ఇంద్రారెడ్డి

తుల్జా భవానీ ఆలయంలో సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డిలు

సరూర్‌నగర్, జనవరి 7 ప్రభాతవార్త:
మహేశ్వరం శాసనసభ్యురాలు, మాజీ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి తన ఆరాధ్య దైవమైన తుల్జా భవానీ మాతను దర్శించుకున్నారు. అమ్మవారి భక్తురాలైన ఆమె తన కుమారులైన రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి పట్లోళ్ళ కార్తీక్‌రెడ్డి, యువ నాయకుడు పట్లోళ్ళ కౌశిక్‌రెడ్డితో పాటు కుటుంబ సభ్యులతో కలిసి మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ జిల్లాలోనున్న తుల్జాభవానీ దేవాలయాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి ఆలయ ప్రముఖులు వారికి స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. ఈ మేరకు సబితారెడ్డి తుల్జా భవానీ మాతకు ప్రత్యేక అభిషేకం జరిపించారు. అనంతరం ఆలయ ముఖ్యులు ఆమెను సన్మానించి ప్రసాదాలను అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్ల నిర్మాణాలపై విచారణ జరిపించాలి: బిజెపి

సరూర్‌నగర్, జనవరి 7 ప్రభాతవార్త:
మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్‌లోని బాలాపూర్ జడ్పీ హైస్కూల్‌లో టాయిలెట్ల నిర్మాణానికి సంబంధించిన పనులపై విచారణ జరిపించాలని శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రకళను బడంగ్‌పేట్ క్లస్టర్-1 బిజెపి అధ్యక్షుడు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన పలువురు నాయకులతో కలిసి జడ్‌సికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసిలో విలీనం కాక మునుపు ఉన్న బడంగ్‌పేట్ కార్పొరేషన్ సాధారణ నిధులు రూ.40 లక్షలను బాలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు గత సంవత్సరం ఆగస్టు/సెప్టెంబర్‌లో జరిగిన కౌన్సిల్ మీటింగ్‌లో తీర్మాణం చేశారని తెలిపారు. అయితే సదరు నిధుల వినియోగంపై విమర్శలు ఉన్నాయనీ వీటిపై బిజెపి సందేహాలను అధికారులు నివృత్తి చేయలేకపోయారని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో జోనల్ కమీషనర్‌గా విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అయితే తమ వినతికి స్పందించిన జోనల్ కమీషనర్ పాఠశాలను సందర్శించి పూర్తి నివేదికను సమర్పించాలని డిసి త్రిల్లేశ్వర్‌ను ఆదేశించినట్లు రామకృష్ణారెడ్డి తెలిపారు. జోనల్ కమీషనర్‌ను కలిసిన వారిలో బిజెపి నాయకులు కొంతం మురళీధర్‌రెడ్డి, క్యారగారి అరవింద్, జి.మల్లేస్, సి.ఆంజనేయులు ఉన్నారు.

శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రకళను కలిసిన బిజెపి నాయకులు

పారిశుధ్య కార్మికులతో కార్పొరేటర్ భోజన కార్యక్రమం

పారిశుధ్య కార్మికులకు భోజనాన్ని వడ్డిస్తున్న ఆకుల శ్రీవాణి

హుడా కాంప్లెక్స్, జనవరి 7, ప్రభాతవార్త:
ప్రతిరోజూ పనిగురించి మాత్రమే మాట్లాడే సందర్భాల్లో, ఈ రోజు మాత్రం మా పారిశుధ్య సిబ్బందితో కలిసి సాన్నిహిత్యంతో కూడిన భోజన కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని సరూర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి పేర్కొన్నారు. బుదవారం తన నివాసంలో పారిశుధ్య కార్మికులకు భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భోజనంతో పాటు స్నేహపూర్వక సంభాషణలు, చిరునవ్వులు, ఆత్మీయత వాతావరణాన్ని నింపాయన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది మన సమాజానికి అందిస్తున్న సేవలు అమూల్యమైనవనీ, వారితో ఒకే కుటుంబంలా సమయం గడపడం గౌరవంగా, హృదయాన్ని తాకే అనుభవంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వారిపట్ల ఉన్న కృతజ్ఞత, గౌరవం మరింత బలపడిందనీ శ్రీవాణి తెలిపారు.

పార్కు సుందరీకరణ పనులు ప్రారంభం

పార్కు సుందరీకరణ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ అరుణ రవీందర్‌రెడ్డి

సైదాబాద్, జనవరి 7 ప్రభాతవార్త: సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఆంధ్రా బ్యాంకు కాలనీ పార్కు సుందరీకరణ పనులను కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అరుణ మాట్లాడుతూ పార్కు సుందరీకరణ పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి స్థానికులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, అధికారులు పాల్గొన్నారు.

డీజే ఆపరేటర్లకు ఇన్స్‌పెక్టర్ ధనుంజయ గౌడ్ కౌన్సిలింగ్

డీజే ఆపరేటర్లతో మాట్లాడుతున్న ఇన్స్‌పెక్టర్ ధనుంజయ్ గౌడ్

నాచారం, జనవరి 7 ప్రభాతవార్త : నాచారం ఇన్స్‌పెక్టర్ ధనంజయ్ ఆధ్వర్యంలో డీజే ఆపరేటర్లతో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఎస్ఐలు వెంకటయ్య, మైబెల్లి పాల్గొన్నారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం, ముఖ్యంగా లేట్ నైట్ సమయంలో అధిక శబ్దంతో సంగీతం వాయించడం పూర్తిగా నిషేధమని డీజే షాప్ యజమానులకు తెలిపారు. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినట్లయితే కేసులు నమోదు చేసి డీజే పరికరాలను సీజ్ చేయడం జరుగుతుందని వారికి హెచ్చరించారు.

అయ్యప్పస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి : ఎమ్మెల్యే

అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు

ఉప్పల్, జనవరి 7 ప్రభాతవార్త : అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ ధర్మపురికాలనీలోని శ్రీ సాయిబాబా దేవాలయంలో అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, స్థానిక నేత ఈ.కాసిరెడ్డి తదితరులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అయ్యప్పస్వాములు ఎంతో నియమ నిష్టలతో పూజలు చేసి స్వామి వారి దర్శనానికి తరలి వెళ్లడం అభినందనీయమన్నారు. అయ్యప్ప భక్తులకు తన వంతు సహకారం ఉంటుందన్నారు. అనంతరం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నేతలు కొండల్ రెడ్డి, బాలు, ఎం.శ్రీనివాస్, మాస శేఖర్, బాలు, చేర్యాల శ్రీనివాస్, శ్యామ్, బాలు పాల్గొన్నారు

జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, జనవరి 7 ప్రభాతవార్త:
రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా మరోసారి చాటాలని టిపిసిసి సబ్యుడు, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్టీఆర్‌నగర్ డివిజన్ ముఖ్య నాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసి విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఎన్టీఆర్‌నగర్ డివిజన్‌లో పార్టీ జెండాను ఎగురవేయడమే మన ప్రధాన లక్ష్యమన్నారు. అందరి ఆమోదంతో కొత్త అధ్యక్షుని ఎన్నిక నిర్వహిస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోప్రజా ప్రబుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రబుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలను ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పున్న గణేష్‌నేత, చిలుక ఉపేందర్‌రెడ్డి, ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం చైర్మన్ తలాట రమేష్‌నేత, గట్ల రవీంద్ర, ఎస్.కె.మహమ్మద్, రామకృష్ణ గౌడ్, దుబ్బాక శేఖర్, డాక్యర్ నాయక్, జ్ఞానేశ్వర్‌యాదవ్, అక్బర్, అలేటి కిరణ్, షఫీ, పటేల్, కళ్యాణ్ యాదవ్, నబి, విక్రమ్, దినేష్‌సింగ్, సైదులు, శ్రవణ్, నగేష్ రేణుక, సుజాత రెడ్డి, స్వరూప, మాధవి, కవిత, ప్రమీల, రమాదేవి, లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలను నడపవద్దు : ఆర్టిఓ

విద్యార్థులకు ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న రవాణా శాఖ అధికారులు తదితరులు

మలక్ పేట ,జనవరి 7, ప్రభాతవార్త:
మద్యం సేవించి వాహనాలను నడపవద్దని మలక్ పేట ఆర్టీఓ లెక్కల కిష్టయ్య పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలని పురస్కరించుకొని మలక్ పేట ఆర్టీఓ లెక్కల కిష్టయ్య ఆధ్వర్యంలో మలక్ పేట్ ఈస్ట్ జోన్ పరిధిలోని ఓల్డ్ మలక్ పేట్,